Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
సంపుటి : 4
సంచిక : 52
మంగళవారం, ఆగస్టు,1,2023

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## కెసిఆర్ అవినీతిపై పోరాటం తప్పదు

**లిక్కర్, అప్పుల తెలంగాణగా మార్చిన కెసిఆర్ - పాలమూరు ర్యాలీలో మండిపడ్డ కిషన్ రెడ్డి**

**మహబూబ్‌నగర్:** బీజేపీ చేపట్టే ఏ పోరాటమైనా పాలమూరు నుంచే ఆరంభించటం ఆనవాయితీ అని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. ప్రజలను మోసం చేయటం కోసమే పార్టీ పెట్టారని.. సీఎం అయ్యారని కెసిఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ తెలంగాణగా, అప్పుల తెలంగాణగా మార్చారని మండిపడ్డారు. తెలంగాణలో మార్పు రావలసిన అవసరం ఉందన్నారు. ప్రశ్నిస్తే ప్రతిపక్షాల మీద కేసులు పెడుతున్నారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం ఈ మూడు పార్టీలు కుటుంబ పార్టీలంటూ విరుచుకుపడ్డారు. మూడు పార్టీల డీఎన్ఏ ఒకటే అన్నారు. ఈ మూడు పార్టీలు ఉమ్మడి పౌరస్మృతిని వ్యతిరేకిస్తున్నాయని కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. సోమవారం జిల్లాలోని క్లాక్ టవర్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు నుంచే డబల్ బెడ్ రూం సమస్యలపై నిరసన ర్యాలీ చేపట్టా మన్నారు. ప్రజల సొమ్ముతో కేసీఆర్ 10 ఎకరాల్లో ఇల్లు కట్టుకున్నారని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ - కాంగ్రెస్ కుమ్ముక్కై పార్టీ కార్యాలయాలకు జాగాలిస్తారని.. కాని పాలమూరులో ఉన్న పేదలకు ఇళ్లు కట్టరని మండిపడ్డారు.

ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

## టీఎస్ ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం..

### రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయనున్నది. తెలంగా ణ రాష్ట్ర మంత్రివర్గ మండలి కీలక నిర్ణయం తీసుకున్నది.



ముఖ్యమంత్రి కల్వకుంట్ల చం ద్రశేఖరరావు అధ్యక్షతన మంత్రివర్గ మండలి సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సంద ర్భంగా పలు కీలక అంశాలపై మంత్రివర్గ సమావేశమై చర్చించింది. త్వరలో జరిగే అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టనున్నది. అనంతరం ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్నారు.

## రూ. 60వేలకోట్లతో హైదరాబాద్‌లో మెట్రో విస్తరణ..



జేబీఎస్ నుంచి తూంకుంట దాకా డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్
వరద సాయం కింద రూ.500కోట్లు విడుదల : మంత్రి కేటీఆర్
ప్రజారవాణాను పటిష్టం చేసేందుకు ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం..
శాసన సమావేశాల్లోనే బిల్లు : మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, :** తెలం గాణలోని అనాథ పిల్లలకు ఇక తల్లీతండ్రి ప్రభుత్వ మేనని మంత్రి కేటీఆర్ అన్నారు. వారిని చిల్డ్రన్ ఆఫ్ ది స్టేట్‌గా గుర్తిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ కేబినెట్ నిర్ణయాలను మంత్రి కేటీఆర్ మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'అనాథ పిల్లల ఆలన, పాలన ప్రభుత్వానిదే..! ఆర్ఫన్ పాలసీ తెచ్చేందుకు శిశు సంక్షేమశాఖ కు కేబినెట్ ఆదేశం ఇచ్చింది. తెలంగాణ కేబినెట్ ఉదాత్తమైన, మానవీయకోణంలో మరోనిర్ణయం తీసుకుంది. భారతదేశంలోని ఎక్కడా లేనివిధంగా అనాథ పిల్లల సంరక్షణ, ఆలన, పాలన.. ప్రభుత్వం తీసుకోబోతున్నది. చిల్డ్రన్‌ఆఫ్ ది స్టేట్‌గా గుర్తిస్తూ ఆర్ఫన్ పాలసీని పకడ్బందీగా రూపొందించాలని శిశు సంక్షేమశాఖ మంత్రి, అధికారులకు సీఎం కేసీఆర్, కేబినెట్ సూ చించింది. రూ. 60వేలకోట్లతో హైదరాబాద్‌లో మెట్రోను విస్తరించనున్నట్లు ఐటీ, పురపాల కశాఖ మంత్రి కేటీఆర్ కల్వకుంట్ల తారకరామారావు వెల్లడించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో కలిసి ఆయన కేబినెట్ నిర్ణయాలను వివరించారు.

గవర్నర్ కోటాలో

## దాసోజు,కుర్రా...

**ఎమ్మెల్సీగా పేర్లు సిఫారసు : కేటీఆర్**



**హైదరాబాద్:** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్,కుర్రా సత్యనారాయణ ప్రతిపాదిస్తూ కేబినె ట్ నిర్ణయం తీసుకున్నది. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రి కేటీఆర్ కేబినె ట్ నిర్ణయాల ను వివరించారు. ఈ సందర్భం గా కేటీఆర్ మాట్లాడుతూ..'గవర్నర్ తిప్పి పం పిన బిల్లుల ను అసెంబ్లీ సమావేశాలు లో తిరిగి తీర్మానం చేసి పంపు తాం. రెండోసారి తీర్మానం చేసి పంపిన బిల్లులను గవర్నర్ ఆమో దించక తప్పదు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎస్టీల నుంచి కు ర్రా సత్యనారాయణ, దాసోజు శ్రావణ్‌లను గవర్నర్‌కు ప్రతిపాదిస్తూ క్యాబినెట్ తీర్మానించింది. వరంగల్ పట్టణంలో ఎయిర్ పోర్టుకు అదనపు భూమి 253 ఎకరాలు కేటాయిస్తూ కేంద్ర పౌర విమానయాన శాఖకు పంపాలని నిర్ణయం తీసుకుంది.

ఇప్పటి వరకు ఎన్ని ఎఫ్ఐఆర్‌లు

## నమోదయ్యాయి...?



ఓ తెగకు చెందిన
మహిళపై ఇంత దారుణమా..?
వీడియో బయటకు వచ్చే వరకు
కేంద్రం ఏం చేస్తోంది..!
మణిపూర్ ఘటనపై విచారణలో
సుప్రీం సిజె ప్రశ్నలు..

**న్యూఢిల్లీ, :** మణిపూర్‌లో మే3వ తేదీ నుంచి అల్లర్లు మొదలయ్యాయని అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఎన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారో చెప్పాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. మణిపూర్ అల్లర్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. బాధిత మహిళల తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపించ గా..కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ వాదించారు. విచారణ సమయంలోనే ఓ న్యాయవాది బెంగాల్, రాజస్థాన్‌లో మహిళలపై జరిగిన దాడులనూ ప్రస్తావించారు. దీనిపైచీఫ్ జస్టిస్ చంద్రచూడ్ స్పందించారు. దేశవ్యాప్తంగా మహిళలపై దారుణాలు జరుగుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అదే వాస్తవం కూడా. కానీ...మనం ఇప్పుడు విచారిస్తున్న కేసు పూర్తిగా విభిన్నం. ఓతెగకు చెందిన మహిళను అత్యంత దారుణంగా అవమా నించారు. అన్నిచోట్లా జరుగుతోంది ఇదే కదాఅని తేల్చిచెప్పలేం. అయితే మహిళలందరినీ రక్షించండి లేదంటే.. పూర్తిగా వదిలేయండి అని చెబుతున్నారా..? అనిసిజెఐ డీవై చంద్రచూడ్ ప్రశ్నించారు.

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు

## నెల రోజులు నడపాలి

**- రఘునందన్‌రావు**



**హైదరాబాద్:** రాష్ట్రంలో ఒక్కసారి కూడా అసెంబ్లీని నెల రోజులు నడవక పోవడం చాలా బాధాకరం అని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నాలాంటి చిన్న సభ్యుడితో సీనియర్ అయిన సిఎం కెసిఆర్ అనిపించుకోవడం జా లి కలుగుతుందన్నారు. శాసన సభను నడిపించడంలో ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం సాఫ్ట్ వేర్ కంపెనీలకి సమయం మార్పులు చేయడం అభివృద్ధి కాదని అ సెంబ్లీని కనీసం 30రోజులు నడపాలని కోరారు. వరద నష్టం కేంద్ర సహాయంపై అఖిల పక్షంసమావేశం ఏర్పాటు చేస్తే తాము ఎంత ఇచ్చామో చెబుతామని వెల్లడించారు. రైతు రుణమాఫీపై అసెంబ్లీలో చర్చపెట్టాలని కాంగ్రెస్ పార్టీ బ్యాంక్‌ల ముందు ధర్నా చేస్తుందని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ కోసం సచివాలయం ముందు, మంత్రి ఇంటి ముందో చేయాలని, ఇది కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కలిసి ఆడుతున్న డ్రామా అంటూ విమర్శించారు.

మోడీ ఇక

## విదేశాలే గతి

**ఓటమి తరవాత అక్కడే స్థిరనివాసం**
**ఆర్జెడి అధ్యక్షుడు లాలూ ప్రసాద్ వ్యాఖ్య**

**పాట్నా :** బీహార్ మాజీ సీ ఎం,రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో ఓడిన తర్వాత ప్రధాని మోదీ విదేశా ల్లో స్థిరపడతారని అన్నారు. ప్రతిప క్షాల కూటమి 'ఇండియా'పై ప్రధాని మోదీ ఇటీవ ల పలు విమర్శలు చేశారు. ఆ కూటమిని 'క్విట్ ఇండియా'గా అభివర్ణించారు. మోదీ చేసిన ఈ వ్యాఖ్యలపై స్పందించాలని లాలూ ప్రసాద్ యాదవ్‌ను మీడియా కోరింది.



## పార్లమెంట్‌లో ఆగని మణిపూర్ మంటలు...

ఉభయసభల్లో చర్చకు విపక్షాల పట్టు
మధ్యాహ్నానికి సభలు వాయిదా
సభా సమయం వృధా చేస్తున్నారన్న గోయల్

**న్యూఢిల్లీ, :** మణిపూర్ అంశంపై సోమవారం మరోసారి పార్లమెంటులో గందరగోళం నెలకొంది.మణిపూర్ అంశం పార్లమెంట్ వర్షాకాలసమావేశాలను కుదిపేస్తోంది.దీంతో ఎగువ,దిగువ సభల్లో వాయిదాల పర్వం కొనసా గుతోంది. సోమవారం కూడా ఉభయ సభల్లో అదే పరిస్థితి నెలకొంది. మణిపూర్ అంశంపై పార్లమెంట్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాల నిరసనలతో లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. మణి పూర్‌పైచర్చ చేపట్టాలంటూ లోక్‌సభలో ప్రతిపక్ష కూటమి 'ఇండియా' సభ్యులు నినా దాలు చేపట్టడంతో సభాకార్యక్రమాలు మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడ్డాయి. మణిపూర్‌పై రూల్ 176 కింద స్వల్ప కాలిక చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాజ్యసభ సభాపక్ష నేత పీయూష్ గోయల్ పేర్కొన్నారు. అయితే ప్రతిపక్షాలు రూల్ 276 కింద మణిపూర్‌పై దీర్ఘకాలిక చర్చలు జరపాలని పట్టుబట్టాయి.

## ప్రజానాడి




## జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నికకు ఆదేశించండి

**-బలహీన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడండో -కాంగ్రెస్ నాయకుల వినతి**

జగిత్యాల జులై 31 (ప్రజా మంటలు): జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ పదవి రోస్టర్ విధానంలో బీసీ మహిళకు రిజర్వ్ చేశారని, రాజకీయ కారణాలతో ఎన్నికైన మహిళా చైర్పర్సన్ రాజీనామా చేసి ఆరు నెలలు గడుస్తున్నా, అగ్రవర్ణాలకు చెందిన వైస్ ఛైర్మన్ తో నే కాలం వెళ్లదీయడం రాజ్యాంగం మహిళలకు ఇచ్చినహక్కును కాలరాయాడమేనని, వెంటనే చైర్పర్సన్ ఎన్నిక నిర్వహించాలని కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. మాజీ ఛైర్మన్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు గిరినాగభూషణం తో పాటు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, బండ శంకర్, న్యాయవాది జగదీశ్వర్, మాజీ కౌన్సిలర్లు మోహసీన్, ములసపు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

2019లో జగిత్యాల మున్సిపల్ ఎన్నికలు జరిగి, బీసీ కులానికి చెందిన బోగ శ్రావణి చైర్పర్సన్ ఎంపిక కాబడి, జనవరి 2023 వరకు పదవిలో కొనసాగి, ఈ సంవత్సరం జనవరిలో ఆమె రాజకీయ ఒత్తిళ్లకు తట్టుకోలేక మున్సిపల్ చైర్పర్సన్ గా స్వతంత్రంగా అధికార నిర్వహణ బాధ్యతలు నిర్వహించకుండ అడ్డుపడడంతో విసిగి, వేసారి తన పదవికి రాజీనామా చేసిందని. ఆమె రాజీనామా తర్వాత ఖాళీ అయిన జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ పదవి ఉన్నత వర్గానికి చెందిన వైస్ చైర్మన్ ను జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించి, కొనసాగించడం మహిళలకు అన్యాయం చేయడమేనని, వారు ఆరోపించారు. దాదాపు ఆరు నెలల నుండి ఇన్చార్జి పరిపాలనలో జగిత్యాల మున్సిపల్ కార్యకలాపాలు కొనసాగుతున్నా యని. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చట్ట ప్రకారం చైర్పర్సన్ పదవి బీసీ మహిళకు రిజర్వ్ అయిన పదవిని ఆరు నెలలపాటు ఎన్నిక నిర్వహించకుండ ఉన్నత వర్గానికి చెందిన వ్యక్తితో పరిపాలన కొనసాగించడం బలహీన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడమేని, అలాగే, మహిళలకు కేటాయించిన మున్సిపల్ చైర్పర్సన్ పదవిలో పురుషుడు చైర్మన్ గా కొనసాగడం అనైతికం. రాజ్యాంగ మౌలికసూత్రాలకు వ్యతిరేకంమనీ వారు ఆరోపించారు. బలహీన వర్గాలకు,



మహిళలకు కేటాయించిన సీట్లలో చట్ట ప్రకారం అధికార బాధ్యతలు నిర్వహించకుండ అడ్డుకోవడం చట్టవ్యతిరేకం. అలాగే జగిత్యాల మున్సిపాలిటి ఇన్చార్జి పరిపాలనలో అతినీతికి ఆలవాలమై, పరిపాలన గాడితప్పింది.

అనేక అక్రమాలకు నిలయంగా మారింది. బాధ్యతలు లేని ఇన్చార్జి పరిపాలన ప్రజలకు ఇబ్బందిగా మారింది. కావున, ఇప్పటికైన ప్రభుత్వం జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నికను నిర్వహించి, బీసీ మహిళలకు రాజ్యాంగం కల్పించిన చట్టపరమైన అధికారాలు అప్పగించాలని, లేనిపక్షంలో పార్టీలకతీతంగా బలహీన వర్గాలకు చెందిన ప్రజలు, ప్రజా సంఘాలు, ఆందోళన చేపడుతామని తెలిపారు.

### పౌర హక్కుల దినోత్సవం

## అంటరానితనం నుంచి దూరం చేయడమే ముఖ్య ఉద్దేశం





**గొల్లపల్లి జూలై 31 (ప్రజామంటలు):**
గొల్లపల్లి మండల లోని దట్నూర్ గ్రామంలోని సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఆకుల పావని నగేష్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన పౌరులందరూ స్వేచ్ఛగా జీవించడానికి కావలసిన హక్కులను గురించి గ్రామ ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా భారత రాజ్యాంగంలో పొందుపర్చిన బడుగు బలహీన వర్గాలకు సంభందించిన హక్కులను సవివరంగా గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు, ఉపసర్పంచ్ అంబేద్కర్ సంఘం సభ్యులు మీసాల వినోద్, మీసాల అంజయ్య, కొల్లూరి స్వామి, బేక్కం రవి, రామగిరి లచ్చయ్య, ప్రభుత్వ అధికారులు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ మహేందర్, ఏస్ఐ నర్సింగరావు, కానిస్టేబుల్ వేణు, ఆర్ఐ రాణి, పంచాయతి కార్యదర్శి నరేష్, జై భీమ్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## డీడీఎన్ జగిత్యాల జిల్లా నూతన కార్య వర్గం ఎన్నిక

- అధ్యక్ష, కార్యదర్శులుగా నాగరాజు మహేంద్ర చారీ, అల్వాల ఆత్మరాం
- ప్రచార కార్యదర్శిగా బ్రహ్మన్న గారి శంకర్ శర్మ



**జగిత్యాల టౌన్ జులై 31 (ప్రజా మంటలు):**
జగిత్యాల పట్టణంలోని రామాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ, జెక్కాపురం నారాయణ స్వామి మరియు ఏటూరి ఆంజనేయ చారి ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని సభ్యులు అందరూ ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా నాగరాజు మహేంద్ర చారీ, ఉపాధ్యక్షులుగా ఆచి నర్సింహా మూర్తి, తిరునగరి సత్య నారాయణ, కార్యదర్శిగా అల్వాల ఆత్మరాం, కోశాధికారి గా చెరుకు శ్యామ్ శర్మ, సహాయ కార్యదర్శి గా దేశ్ముఖ్ ఫణింద్ర శర్మ మరియు కార్య వర్గ సభ్యులుగా అనంతస్వామి, సతీష్ శర్మ, గోవర్ధన్, వెంకటేష్ నర్సయ్య, సునీల్, రఘుప్రసాద్ శర్మ, రాజేష్ మరియు ప్రచార కార్యదర్శిగా బ్రహ్మన్న గారి శంకర్ శర్మ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అర్చకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి: తపస్



**జగిత్యాల జూలై 31 (ప్రజామంటలు):** రాష్ట్రంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం స్థానిక ఆర్.డి ఓ. జగిత్యాల కార్యాలయము ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలియపరచి జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తక్షణమే పిఆర్సి కమిటీ వేయాలని, ఐ.ఆర్. వర్తింపజేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు పరచాలని, ఉపాధ్యాయుల బదిలీల ప్రమోషన్ల ప్రక్రియ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. నూతన డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు..జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినిపెల్లి ప్రసాద్ రావు ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేందర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, రాష్ట్ర బాధ్యులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్, గడ్డం మైపాల్ రెడ్డి, జి.వి. రామకృష్ణ శనిగరపు రాజేందర్, నాగమల్ల రమేష్, కొండూరి రజనీకాంత్, కొలుముల శ్రీనివాస్, దండే గోవర్ధన్, బి. సురేందర్ రమేష్, మునిందర్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 5 వరకు ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు ఆహ్వానం: జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



**జగిత్యాల జులై 31 (ప్రజామంటలు):**
ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు ఆగస్టు-5 వరకు పంపాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత 5 సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్రంలో ఇన్నోవేషన్, సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలు ఒకేసారి ఆయా జిల్లాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహిస్తున్నాయని, ఈ ప్రదర్శన జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాక్యాలు, 2 నిమిషాల వీడియోను, ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను సెల్ నంబర్ 9100678543 కు వాట్సాప్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఆగస్ట్ 5 అని, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత 5 ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## కోరుట్ల మున్సిపల్ కమిషనర్ కు ఆత్మీయ వీడ్కోలు: బహుజన్ సమాజ్ పార్టీ



**కోరుట్ల జూలై 31 (ప్రజామంటలు):**
కోరుట్ల మున్సిపల్ కమిషనర్ కు ఆత్మీయ వీడ్కోలు సందర్భంగా కోరుట్ల బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) పట్టణ అధ్యక్షులు జగిత్యాల జిల్లా మైనార్టీ ఇన్చార్జ్ మొహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ....కోరుట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ సేవలు అభినందనీయం. కోరుట్ల పట్టణానికి చేసిన సేవలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికీ మరువలేనివి. కోరుట్ల పట్టన పురపాలక సంఘం కమిషనర్ అయాజ్ తమ 4 సంవత్సరాల ఉద్యోగ బాధ్యతలను స్వీకరించి కోరుట్ల పట్టణ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి పట్టన అభివృద్ధే తమ లక్ష్యంగా కోరుట్ల పట్టణం పరిశుభ్రంగా ఉండేలా చొరవ తీసుకుని సుందరంగా తీర్చిదిద్ది.రాష్ట్రంలోనే కాదు జాతీయ స్థాయిలో కోరుట్ల పట్టనానికి గుర్తింపు తెచ్చి అవార్డు సాధించేలా. చేసిన అయాజ్ ని బహుజన్ సమాజ్ పార్టీ తరపున మర్యాదపూర్వకంగా. కలిసి చిరు సన్మానం చేసి వీడ్కోలు తెలపడం జరిగింది.
వారు ఎక్కడికెళ్లినా అలాంటి సేవలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని, కొనసాగిస్తారని కోరుట్ల పట్టణ బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) పార్టీ నాయకులు కార్యకర్తలు ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రశాంత్. కోరుట్ల మండల అధ్యక్షులు మారెన్పల్లి శ్రీధర్, కోరుట్ల పట్టణ యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ ప్రసాద్ నాయకులు నవీన్, భువనేందర్, అచ్యుత్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం కోసం పాకులాట మైనారిటీలకు దక్కని సంక్షేమం - యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డి. మాజీద్

**జనగామ జూలై 31 (ప్రజామంటలు):** ప్రచారం కోసం పాకులాట మైనారిటీలకు దక్కని సంక్షేమని జనగామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డి. మాజీద్ సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఎన్నికల ముందు మైనారిటీ బంధు అంటు పాత జీ.ఓ. నే కొత్తగా తెచ్చారని, పాత జీఓ కింద 4 లక్షల దరఖాస్తులు వచ్చిన నేటికీ నయా పైసా రాలేదని, ఇప్పుడు కొత్త జీఓతో నయా నాటకమన్నారు. కాంగ్రెస్ హాయంలో కార్పొరేషన్ ద్వారా అన్ని వర్గాలకు స్వయం ఉపాధి లభించిందని, ఇప్పుడంతా అధికార కేంద్రీకరణ కోసం కార్పొరేషన్ పని కూడా కెసిఆర్ చేతుల మీదుగా నడుస్తుందని అన్నారు. గతంలో నిరుపేద మైనార్టీలకు చేయూత ఎకనామికల్ సపోర్ట్ పేరుతో రాయితీ రుణాలు ఇస్తామని చెప్పారని, వేలాది మంది నిరుపేద మైనారిటీలు



500 నుండి 1000 రూపాయలు ఖర్చు పెట్టి రెండు మూడు రోజులు పనులు మానుకొని ప్రభుత్వ కార్యాలయల చుట్టూ తిరిగి అదాయం. కులం సర్టిఫికెట్ తీసుకోని మీ సేవలలో అప్లికేషన్ పెట్టారని, నేటి వరకు లబ్దిదారులను తేల్చకుండా, నిధులు ఇవ్వకుండా సమాధానం చెప్పని ఈ ప్రభుత్వం మళ్ళీ ఎలక్షన్స్ కోసం పేద మైనారిటీ వర్గాల ప్రజలను మోసం చేయాలని ఉద్దేశంతో ఉందని, అలాగే మైనారిటీ బందు అంటూ కొత్త రాగం అందుకుందని, ఈ ప్రభుత్వం కేవలం నిరుపేద మైనారిటీ ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా తీసుకోని వారి ఎలక్షన్స్ ముందు ప్రజలను మభ్యపరిచి ఓటు బ్యాంకు రాజకీయం చేస్తుందని అన్నారు. గతంలో ఇచ్చిన అప్లికేషన్ లో లబ్దిదారులను తేల్చి అర్హులైన ప్రతి ఒక్కరికి వెంటనే రాయితీ రుణాలు ఇవ్వాలని మాజీద్ ప్రకటనలో డిమాండ్ చేశారు.

### మహిళా చట్టాలపై జిల్లా షీ టీం ఆధ్వర్యంలో

## అంగన్వాడీలకు అవగాహన సదస్సు

**జగిత్యాల జూలై 31 (ప్రజామంటలు)**: మహిళల రక్షణకై, వారి చట్టాలపై అవగాహన లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళల పై జరిగే నేరాలపై పోలీసులకు సంప్రదించవలసిన తీరుపై, షీ టీం యొక్క పనితీరు గురించి అంగన్వాడీ టీచర్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం, సిసిఎస్ ఇన్స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... మహిళల రక్షణకై వారిపై జరుగు నేరాలను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు షీ టీం పని చేస్తుందని అన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళలపై నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం నెంబర్ కి 8712670783 సంప్రదించాలని అన్నారు. సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. ఈ యొక్క అవగాహన కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలైనా సైబర్ నేరాల నివారణ గురించి, మహిళా చట్టాలపై,మహిళలు అన్యాయానికి




గురైనప్పుడు తీసుకోవాలసిన చర్యల పై అంగన్వాడీలకు వచ్చి పిల్లల యొక్క తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్.ఐ. వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ వాలీబెగ్, మహిళా కానిస్టేబుల్ లు, అంగన్వాడీ టీచర్ లు పాల్గొన్నారు.

## మెరుగైన చికిత్స కోసం ఎల్ఓసి అందజేసిన మంత్రి కొప్పుల



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలావనపర్తికి చెందిన ఎస్. లక్ష్మీ కి నిమ్స్ హస్పిటల్ లో మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు లక్ష రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారు. ఎల్ఓసి కాపీని లక్ష్మి కుటుంబ సభ్యులకు మంత్రి సోమవారం హైదరాబాద్ లో అందజేశారు. మెరుగైన వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించి, ఆ కుటుంబ సభ్యులకు మంత్రి మనో ధైర్యం చెప్పారు. ఎల్ఓసి మంత్రి మంజూరు చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్ మేలు మర్చి పోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి కొప్పులను కలిసిన శంకర్ లూక్



**జగిత్యాల జూలై 31 (ప్రజామంటలు):**
మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్ శంకర్ లూక్ సోమవారం మంత్రి కొప్పుల ఈశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్ గా తనను నియమించినందుకు మంత్రి కొప్పుల ఈశ్వర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## గోడ కూలి చనిపోయిన గృహిణి - రెండు రోజుల్లో 4 లక్షల రూపాయలు ఇస్తామని ఆర్డీవో హామీ



**కోరుట్ల టౌన్ జులై 31 (ప్రజామంటలు):**
ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కోరుట్ల పట్టణంలోని జవహర్ రోడ్ లో విజేత గృహిణి ప్రమాదవశాత్తు గోడ కూలి చనిపోవడం జరిగింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ యువ నేత సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి స్థానిక ఆర్డిఓతో మాట్లాడుతూ.... ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారము చెల్లించాలని కోరారు. ఆర్డీవో రెండు రోజుల్లో 4 లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి. పార్థసారథి దంపతులు, కుటుంబ సభ్యులు



**జగిత్యాల జూలై 31 (ప్రజామంటలు)**
రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి. పార్థ సారథి దంపతులు, కుటుంబ సభ్యులు సోమవారం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
తొలుత కమీషనర్ దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద మంత్రాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఆశీర్వచనం, ప్రసాదం అందజేశారు. అనంతరం బేతాళ దేవాలయంను సందర్శించి పూజలు నిర్వహించారు. కమీషనర్ కు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, డీపీఆర్ఓ ఎన్. భీమ్ కుమార్, రెవెన్యూ, దేవాదాయ అధికారులు స్వాగతం పలికారు. మొదట పోలీసు గౌరవ వందనం స్వీరించారు.

## క్రైస్తవ సమాజం గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బక్క ప్రవీణ్ కుమార్



**జనగామ జూలై 31 (ప్రజామంటలు):** జనగామలో డాక్టర్ బక్క ప్రవీణ్ కుమార్ సేవలను గుర్తించి ఇచ్చిన డాక్టరేట్ ప్రధానం క్రైస్తవ సమాజం గర్వించదగిన విధంగా ఉందని అగాఫె ఇంటర్వేత్ మినిస్ట్రీ అధినేత డాక్టర్ కె.ఎం. జాన్ అన్నారు. సోమవారం జనగామ ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ లో కరెస్పాండెంట్ డాక్టర్ బక్క ప్రవీణ్ కుమార్ కు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా జరిగిన అభినందనసభ లో ఆయన మాట్లాడారు. ప్రేమ, సేవా భావం కలిగిన ప్రభువు చూపిన మార్గంలో ప్రవీణ్ సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, క్రైస్తవ సమాజం కోసం సువార్త పరిచర్య విషయాలలో ప్రవీణ్ కృషి అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా జాన్ ప్రవీణ్ ను శాలువతో సన్మానించగా ఉన్నపుర బాప్టిస్ట్ చర్చి సంఘకాపరి డాక్టర్ ఫిలిప్ జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవ.నల్లా జాన్, రెవ. మోజెస్, రెవ. లాజర్, హెచ్.ఎం. లక్ష్మి నర్ససమ్మ, టీచర్లు బక్క సుమలత, జయశిలా, నవణిత, మల్లీశ్వరి, సుమన్ జయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ డిక్లరేషన్ కోరకు టిపిసిసి ఇంఛార్జి మనిక్యారావు ఠాకూరే కలిసిన టీపీసీసీ యన్.ఆర్.ఐ. కన్వీనర్ డా షేక్ చాంద్ పాషా



**హైదరాబాద్ జూలై 31 (ప్రజామంటలు)**

హైదరాబాద్ గాంధీ భవన్ లో ఎన్ఆర్ఐ డిక్లరేషన్ కోరకు టిపిసిసి ఇంఛార్జి మనిక్యారావు ఠాకూరే కలిసిన టీపీసీసీ యన్.ఆర్.ఐ. కన్వీనర్ డా షేక్ చాంద్ పాషా. గల్ఫ్ సమస్యల కోసం వివరణ అడిగిన మాణిక్యరావు ఠాకూరే, తెలంగాణ రాష్ట్రం లో సుమారు పది వేలకు పైగా వివిధ కారణాలు వల్ల మరణించిన వారు ఉన్నారు. వారు కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని కోరారు. అదే విధంగా విదేశాల జైలులో మగ్గుతున్న భారతీయులను విడిపించాలని కోరారు.

అయితే గతంలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ప్రభుత్వం మృతుడి కుటుంబానికి లక్షా రూపాయల ఎక్స్ గ్రేసియాను జీ.ఓ. నంబర్ 266 లో ప్రకటించారు. కేసిఆర్ ప్రభుత్వం మృతుడి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని ఇవ్వలేదనీ, అంతేకాకుండా ఇమిగ్రేషన్ యాక్ట్ చట్టం ను మరింత బలపరచాలని చాంద్ పాషా కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మాణిక్యరావు ఠాకూరే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో గంప వేణుగోపాల్ (యూకే), వేదిర సికిందర్ రెడ్డి వేణుగోపాల్ (యూకే), సంతోష్ రెడ్డి వేణుగోపాల్ (యూకే), రాజశేఖరరెడ్డి (ఆస్ట్రేలియా) పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త సమ్మె – సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలని జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా



**జగిత్యాల జూలై 31 (ప్రజామంటలు):**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త సమ్మె భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు, ఎఐటియుసి అధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... 11,000 నిర్ణయించిన బేసిక్ రూ. 19,000/- వేల వేతనం ఇవ్వాలని, ఆలోపు జి.ఓ.నెం. 60 ప్రకారం స్వీపర్లకు రూ. 15.600 చెల్లించాలని, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ 19.500 లు నిర్ణయించాలని కోరారు. ప్రమాదం జరిగి మరణించిన కార్మికుని కుటుంబానికి రూ. 10 లక్షల నష్ట పరిహారాన్ని ప్రభుత్వమే చెల్లించాలని కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని జి.ఓ. నెం. 51ను సవరించాలి. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి, పి.ఎఫ్. ఇ.ఎస్.ఐ. ప్రమాద బీమా, గ్రాట్యూట్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివారాలు, పండుగ సెలవులు, జాతీయ ఆర్జిత సెలవు దినాలను అమలు చేయాలి. ఈ ధర్నాలో జిల్లాలోని గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాలు, సిఐటియు, ఎఐటియుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ దేవాలయంలో...

# పద్మశాలి సంఘాల ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం



**జగిత్యాల జూలై 31 (ప్రజామంటలు)**

కోరుట్ల లో 13 ఆగస్టు 2023 ఆదివారం నిర్వహించే "పద్మశాలి రాజకీయ యుద్దభేరి " బహిరంగ సభ వాల్ పోస్టర్లను పద్మశాలి రాజకీయ యుద్దభేరి ఆహ్వాన కమిటీ చైర్మన్ బస్వాలక్ష్మి నర్సయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బస్వా లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలిలు కుటుంబ సభ్యులతో కలిసి పద్మశాలి రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభకు విజయవంతం చేద్దాం. మన శక్తిని ఐక్యతను చాటుదాం. ఆత్మగౌరవ నినాదంతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బి.సీ.లలో అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలకు గుర్తింపు, గౌరవం, సమన్యాయం మచ్చుకైన లేదు. బి.సీ. లలో అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలకు పేద పద్మశాలీల కోసం ఒక్క పథకం లేదు. తెలంగాణ రాష్ట్రంలో అధికంగా ఉన్న పద్మశాలిలు రాజకీయంగా అనగదొక్కడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే పద్మశాలి జనాభా ప్రకారం అసెంబ్లీలో 10 మందికి పైగా, కౌన్సిల్లో 5గురు, పార్లమెంటులో ముగ్గురు పద్మశాలీలకు స్థానాలు కల్పించాలి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ ఉద్యమంలోనూ, మలిదశ ఉద్యమంలోనూ పద్మశాలీలు ఎనలేని త్యాగాలు చేశారు. ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తన క్యాబినేట్ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం జరిగిన పద్మశాలీలు గుజరాత్–అహ్మదాబాద్, సూరత్లలకు వలస వెళ్ళారు. మహారాష్ట్ర – షోలాపూర్, భీముండి, జాల్నా, అహ్మద్నగర్, నాందేడ్ వంటి ప్రాంతాలకు లక్షలాది మంది పద్మశాలీలు వలస వెళ్ళారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎక్కువ త్యాగాలు చేసి అత్యధికంగా నష్టపోయిన కులం పద్మశాలీ కులం మాత్రమే. తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీలకు జరుగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అంటరానితనాన్ని రూపుమాపేందుకు పద్మశాలీలు రాజకీయంగా ఎదగడానికే ఈ రాజకీయ యుద్ధభేరి సభను నిర్వహించడం జరుగుతుంది. అన్ని రోజులు రాజకీయ పార్టీలు పద్మశాలీలను ఓటు వేసే యంత్రాలుగా చూశాయి. నేతన్నల జీవితాలలో వెలుగులు నింపాలని, ప్రజాస్వామ్యంలో మన వాటా సాధించుకోవాలంటే మన ఓటు బ్యాంకు శక్తిని ప్రదర్శించి మనం రాజకీయంగా ఎదగాలి. అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు సీట్లు – టికెట్లు కేటాయించాలి.ఆగస్టు 13న కోరుట్లలో జరిగే పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి అందరం కుటుంబ సభ్యులమంతా కదలి వెల్లుదాం. లక్షలాదిమందితో సభను విజయవంతం చేద్దాం. మన హక్కులు సాధించుకుందాం. రాబోయే తరాలకు మనం మార్గదర్శనం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు భోగ వెంకటేశ్వర్లు, రుద్ర శ్రీనివాస్, సాంబారి ప్రభాకర్ మరియు పట్టణ పద్మశాలి సేవా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుబత్తిని శ్రీనివాస్, తాటిపాముల వినోద్ మరియు కార్యవర్గం పాల్గొన్నారు.

## కోరుట్ల పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం





**కోరుట్ల టౌన్ జులై 31(ప్రజా మంటలు):**

కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ అన్నం లావణ్య అధ్యక్షతన ఈరోజు కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశంలో 40 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపినారు. ఇట్టి సమావేశంలో ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇట్టి సమావేశం లో సెంట్రల్ మీడియంలో ఏర్పాటు చేసిన మొక్కలకు డ్రిప్ పద్ధతి ద్వారా నీటిని పోయుటకు రూ. 30.00 లక్షలు, సెంట్రల్ లైటింగ్ నిర్వహణకు రూ. 2.00 లక్షలు, 3వ వార్డ్ లో వాగు వద్ద గల మహాలక్ష్మి గుడికి పోయే దారిలో కల్వర్టు నిర్మించుటకు రూ"5.00 లక్షలు, హరిత హరం కార్యక్రమం నిర్వహించుటకు రూ. 12.30 లక్షలు, మురికి కాలువల నుండి మురికి నీరు మద్దుల చెరువులో చేరకుండా కచ్చా కాలువ తీయుటకు రూ. 5.00 లక్షలు, వర్షాల వలన రోడ్ల లో ఏర్పడిన గుంతలలో మొరం పోయుటకు రూ. 5.00 లక్షలు, 24,26,27 మరియు 30 వ వార్డ్ లలో కల్వర్టులు నిర్మించుటకు రూ. 5.00 లక్షలు, ఎస్‌బిఎం నిధులు రూ. 133.00 లతో స్లాటర్ హౌస్ వద్ద పూర్తి సదుపాయాలు కల్పించుటకు కలెక్టర్ ఆమోదం కొరకు పంపుటకు, యకిన్ పూర్ లో ఎస్సారెస్పీ కెనాల్ పక్కన మట్టి రోడ్డు ఫార్మేషన్ చేయుటకు రూ. 1. 00 లక్షలు, ముత్యాల వాడ వద్ద వర్షపు నీరు మళ్లించుటకు తొలగించిన డివైడర్ ను తిరిగి నిర్మించుటకు రూ. 1.00 లక్షలు, భారీ వర్షాలకు సాయిరాంపుర కాలనీలో గల హిందూ స్మశాన వాటిక కాంపౌండ్ వాల్, ఫ్లోరింగ్, బర్నింగ్ ప్లాట్ ఫామ్, తదితర ఏర్పాట్లను తిరిగి నిర్మించుటకు రూ. 30.00 లక్షలు మొదలగు పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపినారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు చైర్ పర్సన్ అన్నం లావణ్య, వైస్ చైర్మన్ గడ్డమీద పవన్ మున్సిపల్ కమిషనర్ ఎండి అయాజ్, డిప్యూటీ ఈఈ అభినయ్, ఏఈ జే .లక్ష్మి, టిపిఓ ఏ. ప్రవీణ్, జేఏఓ శివ, మేనేజర్ సిహెచ్ శ్రీనివాస్, ఆర్ఓ బి. తిరుపతి , శానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, వార్డ్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ – మెంబెర్స్ మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విలాసాగర్ చెక్ డ్యాంకు గండి

# ఆందోళనలో రైతన్నలు

**జమ్మికుంట జూలై 31 (ప్రజామంటలు):**

జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామ శివారులో మానేరు వాగు పై 2016 సంవత్సరంలో అప్పటి మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చొరవతో నిర్మించిన చెక్ డ్యాం కు గండి పడి రైతన్నలకు నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎగువ ప్రాంతం నుండి వరద ఉధృతి ఎక్కువ రావటం తో చెక్ డ్యామ్ క్రమేపి కోతకు గురవుతూ వస్తూ ఒక్కసారిగా గండి పడింది. వర్షం నీటితో పాటు మానేరు గేట్లు ఎత్తివేయడం, శంకరపట్నం మండలం కల్వల ప్రాజెక్టు మత్తడి తెగడంతో ఒక్కసారిగా వరద నీరు పెరగడంతో చెక్ డ్యామ్ సామర్థ్యం కంటే వరద ప్రవాహం ఎక్కువ ఉన్న కారణంగా గండి పడినట్లు విలాసాగర్ గ్రామస్తులు తెలిపారు. మానేరు నుండి వచ్చే నీరు వీణవంక మండలం కొండపాక మానేరు మీదుగా, కల్వల ప్రాజెక్టు నుండి వచ్చే నీరు వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ శివారు నుండి విలాసాగర్ గ్రామ శివార్లో ఉన్న మానేరు నదిలో ఒకే చోట కలవడంతో వరద నీరు ఉధృతి పెరిగింది. రెండు చోట్ల నుండి నీటి ఉధృతి పెరగడం కారణంగానే చెక్ డ్యామ్ కు గండి పడినట్లు రైతులు చెబుతున్నారు. ఈ చెక్ డ్యామ్ నిర్మించిన నాటి నుండి అన్ని



కాలాల్లోనూ నీటి నిల్వలు ఉండడం వల్ల ఈ ప్రాంతంలో భూగర్భ జలాల నీటిమట్టం పెరిగి వ్యవసాయానికి నీటి కొరత లేకుండా ఉండేది. ప్రస్తుతం చెక్ డ్యామ్ కు గండిపడడంతో నీరంతా మానేరు (దిగువ) లో పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నీటి కట్టడికి చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

## డిసిసి జనగామ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి పుట్టినరోజు



**జనగామ జూలై 31 (ప్రజామంటలు):**

కొమ్మూరి క్యాంపు కార్యాలయం జనగామలో డిసిసి జనగామ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా శాలువాతో పురస్కరించి కేక్ కటింగ్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం రాజరాజేశ్వరీ వృద్ధాశ్రమంలో అన్నదానం, వర్ధన్ ఆశ్రమంలో పిల్లలకు 50 కిలోల బియ్యం, బుక్స్, పెన్స్, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్,యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, యండి అర్షద్, బిర్రు సత్యనారాయణ, నర్మెట్ట టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రజ్ఞపురం శ్రీధర్, కొమ్మూరి యువసేన జనగామ మండల అధ్యక్షులు బక్క ప్రవర్ధన్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ మారబోయిన ప్రకాష్, ఎనగందుల వెంకటేష్, రచ్చ సత్యనారాయణ, కాముని సమ్మయ్య, బీమనాధం హరీష్, ఎనగందుల జనార్ధన్, ముక్కెర రాజేష్ యాదవ్, ఎరబోయిన మహేందర్ యాదవ్, బానోత్ సురేష్, తేజావత్ మోహన్ పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



**కోరుట్ల రూరల్ జులై (ప్రజామంటలు):**

కోరుట్ల మండలం చిన్న మెట్టుపల్లిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ద్వీ చక్ర వాహనం పై తిరుగుతూ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కెసిఆర్ హయాములోని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు మేలు చేసే ప్రభుత్వం అని దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు బంధు తో రైతులను ఆదుకున్న ప్రభుత్వం అని పేర్కొన్నారు. రైతులు ఎవ్వరు కూడా అధైర్య పడవద్దని బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభత్వం అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా సర్పంచుల ఫోరమ్ గౌరవ అధ్యక్షుడు దారి శెట్టి రాజేష్, గ్రామ సర్పంచు నూతి పెల్లి గంగ రాజు, పీఏసీఎస్ చైర్మన్ బండి భూమయ్య మరియు నాయకులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై రాజకుమార్



**ఎల్కతుర్తి జులై 31 (ప్రజా మంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద వాహనాలు తనిఖీ చేసిన ఎల్కతుర్తి ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ.... వాహనాదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం హానికరమని తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని ఎవరి కుటుంబాలకు వారు ఇబ్బందుల పాలు చేసుకుంటారని తెలిపారు. ముఖ్యంగా యువత కూడా మద్యానికి బానిసై మత్తు పానీయాలకు, గంజాయి, గుట్కా లాంటి వాటికి బానిసలు కాకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్, సురేందర్ రాజు, కుమారస్వామి, బక్కన్న, షరీఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ జలవిధానంపై చర్చించాలి...

దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నాయి. జలాశయాలు నిండుకుండల్లా మారాయి.ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు తరలిపోతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. మనకు ఎన్నో జీవనదులు ఉన్నాయి.వాటిని సక్రమంగా ఉపయోగించుకునే వ్యవస్థ లేకుండా పోయింది. వరదలు వస్తే ముంచెత్తడం.. తరవాత నీటి కోసం అల్లాడడం ఏటా చూస్తూనే ఉన్నాం. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలి. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. దీనిపై తక్షణమే పార్లమెంట్ వేదికగా చర్చించాలి. నిపుణులతో చర్చించాలి. నీటి వృధాను అరికట్టేలా ప్రాజెక్టులకు రూపకల్పన చేయాలి. ఇటీవలి వర్షాలతో దేశవ్యాప్తంగా వరదలు ముంచెత్తాయి. ప్రాజెక్టుల్లో నిల్వచేయ లేనంతగా ముంచెత్తాయి. ప్రాజెక్టులు ఉన్నా నీరు నిలుపుకునే స్థితి లేదు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. ఈ క్రమంలో దేశంలో నీటి వినియోగంపై చర్చించాలి. నదీజలాలు, వర్షాలను లెక్కకట్టి అసవరమైన చోట నీటి నిల్వకు ప్రాజెక్టుల ను కట్టాలి. ఉదార పథకాలతో ప్రజల సొమ్మును వృధా చేయకుండా ప్రాజెక్టుల ద్వారా నీటిని నిల్వ చేసుకోవడమే గాకుండా సాగు,తాగునీటి అవసరాలు తీరేలా చేసుకోవాలి. దేశానికి అసవరమైన నీటి నిల్వలు ఉన్నా వాటిని ఉపయోగించుకోవడంలో విఫలం అయ్యాం. స్వాతంత్ర్య సంబరాలు జరుపుకుంటున్న వేళ జలవిధానంపై చర్చించాలి.అలాగే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించు కోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. ఈ విధానాలకు స్వస్తి పలికి నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ది చేయాలి. అందుకు జాతీయ జలవిధానం ప్రధాన అవసరమని గుర్తించాలి. జలవిధానం తో నదులను దారి మళ్లించగలిగితే నీటి కటకటలు రావు. ఈ యేడు వర్షాలు విపరీతంగా పడడమే గాకుండా వరదలు పొంగి నదులన్నీ ఉప్పొంగుతున్నాయి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. వ్యవసాయంపై కూడా జాతీయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించు కుని మన రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. మనం మన వ్యవసాయాన్ని బలోపేతం చేసుకునే దిశగా ఆలోచనలు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్దం కావాలి. ఆర్థికమాంద్యం ముంచు కొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగమించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసు కోవాలి. ఎగుమతులపై నిషేధం ఎత్తివేయాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. లేకుంటే బియ్యం ఎగుమతులను పెంచి విదేశీమారకం లాభించేలా చూడాలి. ఆధునిక వ్యవసాయం దిశగా దేశం పురోగమించాలి. నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు.



## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

## "భారతమాత వరాలపుత్రుడు పింగళి వెంకయ్య"




జనగణమన గీతం విన్నా, త్రివర్ణ పతాక రెపరెపలు వీక్షించిన 130 కోట్ల మంది భారతీయుల హృదయాలు గల గల పారే గోదావరీ నదీమతల్లిలా ఉప్పొంగుతాయి. ఈ ముచ్చటైన మువ్వన్నెల జెండా ని చూడగానే కొందరు సెల్యూట్ చేస్తారు. ఇలా భారత జాతి ఆశల్ని, ఆశయాల్ని ప్రతిబింబిస్తూ ప్రతి ఒక్కరిలో జాతీయతా స్ఫూర్తిని నిత్యం రగిలిస్తూనే ఉంటుంది. అత్యంత పవిత్రంగా భావించే భారత జాతీయ ఐకమత్యానికి సంకేతంగా నిలుస్తున్న ముచ్చటైన మువ్వన్నెల జెండా కి ఓ చక్కని రూపాన్ని ఇచ్చింది భారతమాత వరాల పుత్రుడు, ఇంకా చెప్పాలంటే జాతిరత్నం. ఆ జాతి రత్నమే మన పింగళి వెంకయ్య గారు. వీరు బహుముఖ ప్రజ్ఞ అన్న పదానికి సరికొత్త అందాలన్నీ తెచ్చారు రు. గొప్ప సైనికుడుగా, వ్యవసాయ పరిశోధకుడిగా, బహుభాషా కోవిదుడుగా, స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త, జాతీయోద్యమ నాయకుడుగా, బహు గ్రంథకర్తగా, పత్తిరైతుగా ఖనిజ పరిశోధకుడిగా ఇలా అన్ని రంగాల్లో తన దైన ముద్ర వేసుకున్నారు.

నరనరానా దేశభక్తి స్వాతంత్ర్య కాంక్షను నింపుకున్న పింగళి వెంకయ్య ఆంధ్రప్రదేశ్ లో కృష్ణాజిల్లా మచిలీపట్నం మండలం భట్లపెనుమర్రు గ్రామంలో 1976 ఆగస్టు 2వ తేదీన హనుమంతరాయుడు, వెంకటరత్నమ్మ పుణ్యదంపతుల ఇంట భారతమాత వరాల పుత్రునిగా జన్మించారు. వీరు చిన్నతనం నుండి కూడా అపారమైన తెలివితేటలతో, ఎంతో ఉత్సాహంగా ఉండేవారు. ప్రాథమిక విద్యని, హైస్కూల్ విద్యని చల్లపల్లి మరియు మచిలీపట్నంలో అభ్యశించారు. ఆ తర్వాత ఉన్నత విద్యని కొలంబోలోని యూనివర్సిటీలో విజయవంతంగా పూర్తి చేసి స్వదేశానికి వచ్చారు. ఆ తర్వాత తన 19వ యేటనే బొంబాయి వెళ్లి సైన్యంలో చేరి సైనిక శిక్షణ పూర్తి చేశారు.

వెంకయ్య గారికి చక్కని చొరవ, సాహసం మెండు. దీంతో దక్షిణాఫ్రికా వెళ్లి అక్కడ బోయర్ యుద్ధంలో పాల్గొన్నారు. అక్కడ ఉన్నప్పుడే వెంకయ్య మహాత్మా గాంధీని కలిశారు. అంతేకాకుండా దక్షిణాఫ్రికాలో గాంధీజీ నిర్వహించిన సత్యాగ్రహ ఉద్యమంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నారు. వెంకయ్య గారి దేశభక్తికి, సేవాతత్పరతకు అబ్బురపడి వీరితో స్నేహబంధాన్ని అర్ధ శతాబ్దం పాటు విజయవంతంగా కొనసాగించారు గాంధీజీ . మళ్లీ స్వదేశం తిరిగి వస్తూ ఆఫ్ఘనిస్తాన్, అరేబియా దేశాలు సందర్శించి అక్కడి ప్రజల స్థితిగతులను జీవనవిధానాన్ని తెలుసుకున్నారు.

భారతదేశం తిరిగి వచ్చాక వెంకయ్య గారు మద్రాసులో ప్లేగు ఇనస్పెక్టర్ శిక్షణ తీసుకున్నారు. కొంతకాలం బళ్ళారిలో పనిచేశారు. వీరికి విద్య మీద అమితమైన ఆసక్తి ఉండడంతో ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి శ్రీలంకలోని కొలంబో కాలేజీలో అర్థ శాస్త్రం చదివి కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ లో పరీక్ష రాసి అత్యధిక మార్కులతో విజయం సాధించారు. మళ్లీ స్వదేశం తిరిగి వచ్చాక కొంతకాలం రైల్వే గార్డ్ గా విధులు నిర్వహి%శీ%చి మరి కొంతకాలానికి ఆ ఉద్యోగానికి కూడా రాజీనామా చేశారు. ఆ తర్వాత లాహోర్లో డి.ఏ.వి. కాలేజీలో చేరి ఉర్దూ,సంస్కృతం, జపనీస్ భాషలో అధ్యయనం చేసి వాటిలో మంచి పట్టు సాధించి బహుభాషా కోవిదుడుగా వినుతికెక్కారు. వీరు జపాన్ భాషలో అనర్గళంగా మాట్లాడుతు%శీ%డడంతో అందరూ వెంకయ్య గారిని "జపాన్ వెంకయ్య" అని ఎంతో ఆప్యాయంగా పిలిచే వారు.

పింగళి వెంకయ్య గారి భార్య పేరు రుక్మిణమ్మ. వీరికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె. పెద్దకొడుకు పరుశురాం ఇండియన్ ఎక్స్ ప్రెస్ జర్నలిస్టుగా పనిచేశారు. రెండవ కుమారుడు చలపతిరావు సైన్యంలో పని చేస్తూ విధి నిర్వహణలో చనిపోయారు. కుమార్తె సీతామాలక్ష్మి గుంటూరు జిల్లా మాచర్లలో నివసిస్తారు. పింగళి వెంకయ్య గారు జాతీయోద్యమంలో వివిధ రంగాలలో తనవంతు సేవలందించారు. వందేమాతరం, హెూమ్ రూల్, ఆంధ్రోద్యమం లాంటి ప్రసిద్ధ ఉద్యమాలలో పాల్గొని మాతృభూమిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. బందరు జాతీయ కళాశాలలో కొంతకా లం అధ్యాపకుడిగా పనిచేశారు. వీరు చక్కని విలువలతో కూడిన విద్యను అందించడంలో సిద్ధహస్తులు. వ్యవసాయశాస్త్ర%శీ%తో పాటు విద్యార్థులకు గుర్రపుస్వారీ, వ్యాయామం, సైనిక శిక్షణ ఇచ్చేవారు. విద్యార్థులు కూడా వీరి పాఠాలు ఎంతో శ్రద్ధగా వినేవారు. ఈ మహనీయుడు 80 ఏళ్ల క్రితమే విద్యార్థులకు సైనిక శిక్షణనిచ్చి చక్కని ప్రాచుర్యంలోకి తెచ్చారు ఎన్.సి.సి.ని.


అప్పట్లో మన దేశ కార్యాలయాలపై బ్రిటిష్ వారి జెండాలు ఎగురుతుండేవి. అవి పింగళి వెంకయ్య గారికి నచ్చేది %య%కాదు. అప్పటినుండి ఎలాగైనా ఒక జాతీయ జెండాని రూపొందించి భారతమాతకు కానుకగా ఇవ్వాలనుకున్నారు. ఇలా మొదలైన ఓ చక్కని ఆలోచనే తన అభిమాన విషయంగా పెట్టుకొని ఈ విషయమై ఎక్కడ సభలు జరిగినా జెండా గురించి చర్చిస్తూ ప్రచారం చేసేవారు. ఇలా ప్రతి కాంగ్రెస్ సమావేశానికి హాజరై నాయకుల%శీ%దరితో జెండా రూపకల్పన గురించి విస్తృతంగా చర్చలు జరిపారు. జండా రూపకల్పనపై అభిమానంతో వీరు 1916లో "భారతదేశానికొక జాతీయ జెండా" అనే గ్రంథాన్ని ఇంగ్లీషులో రాశారు. ఈ గ్రంథం చక్కని ప్రజాదరణకు నోచుకుంది. ఈ స్వాతంత్రోద్యమ కార్యసిద్ధి ఇలా పోరాటాలు చేస్తూనే నల్గొండ జిల్లా నడిగూడెం రాజావారి కోటలో వ్యవసాయ అధిపతిగా పరిశోధనలు, కా%శీ%బోడియా ప్రత్యేకమైన ప్రత్తి మీద పరిశోధన చేశారు. దీనిని కొన్ని వేల ఎకరాల్లో ప్రవేశపెట్టి అధిక దిగుబడులు సాధించి ప్రభుత్వానికి కనక వర్షం కురిపించారు. వీరి కృషి అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం వారు కూడా గుర్తించడంతో అందరూ అభిమానంతో "పత్తి వెంకయ్య" అని పిలిచేవారు. అలాగే మునగాలలో వాణిజ్య పంటల క్షేత్రానికి కూడా వెంకయ్య గారే రూపకర్త. ఇంకా సిరాను ఉత్పత్తిచేసే పంటకు వీరే ఆద్యులు. రైతు కుటుంబంలో జన్మించిన వీరు వ్యవసాయం మీద పరిశోధనలు ఎంతో సునాయాసంగా చేసేవారు.

ఈ నడిగూడెం సంస్థాన%శీ% లో పనిచేస్తున్నప్పుడే 1921 లోనే స్వాతంత్ర ఉద్యమ నేతలు జెండా గురించి ప్రతిపాదనలు కోరారు. ఈ కోటలోనే నాలుగు నమూనాలు తో కూడిన జాతీయ జెండాను రూపొందించారు. మొదటిగా ఆకుపచ్చ, కాషాయం రంగులతో ఒక జెండాను రూపొందించారు. ఈ జెండాకి వెంకయ్య గారే స్వయంగా రంగులు అద్దారు. గాంధీజీ ఈ జెండానే 1916 లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెసు సమావేశంలో మొదటి సారిగా ఎగరవేశారు. నడిగూడెం కోటలో మొట్టమొదటిసారిగా జండా రూపకల్పన జరగడం వల్ల ఈ కోట జాతీయ జెండా రూపకల్పన ప్రాంతంగా ప్రసిద్ధి గాంచింది. 1919 లాలా హ%శీ%స్ రాజు గారు జాతీయ జెండా పై రాట్నచక్రం ఉంటే బాగుంటుందని సూచించారు. గాంధీజీ దానిని అంగీకరించి జెండా మధ్యలో రాట్న చక్రాన్ని అమర్చారు. వెంకయ్య గారు దానిని ఆమోదించారు.

అఖిల భారత కాంగ్రెస్ సమావేశాలు 1921లో విజయవాడలో జరిగాయి. అప్పుడు గాంధీజీ వెంకయ్య గారిని పిలిపించి చిన్న మార్పులు చెప్పారు జెండాలో. సత్యం, అహింసలకు ప్రత్యక్ష నిదర్శనమైన తెలుపు రంగును కూడా చేర్చమని సూచించారు. దాంతో వెంకయ్య ఆ జెండాలో తెలుపు రంగు కూడా చేర్చి అందమైన త్రివర్ణపతాకాన్ని భారతమాతకు కానుకగా ఇచ్చారు. ఈ త్రివర్ణ పతాకం మన ఆంధ్రప్రదేశ్ లో జన్మించిన వెంకయ్య గారి ద్వారా రూపొందించడం ఆంధ్రులందరికీ ఎంతో గర్వకారణం. అలాగే ఈ జెండాలోని కాషాయం రంగు హిందువులకు చిహ్నంగా, ఆకుపచ్చ రంగు ముస్లిమ్ లకు చిహ్నంగా పేర్కొన్నారు. ఇంకా ఇతర మతాలకు కూడా ప్రాధాన్యతనివ్వాలననే అభిప్రాయంతో తెలుపు రంగు కూడా చేర్చి ముచ్చటైన మువ్వన్నెల జెండాని రూపొందించారు. మధ్యనున్న రాట్నం గ్రామ జీవనాన్ని, రైతు కార్మికతత్వాన్ని స్ఫూరింపచేస్తుంది.

స్వాతంత్ర్యానంతరం నెహ్రూ గారు అధికారంలోకి వచ్చాక అంటే 1947 జూలై, 22 వ తేదీన భారత రాజ్యాంగ సభలో ఒక తీర్మానాన్ని చేస్తు జెండాలో చిన్న మార్పు చేశారు. త్రివర్ణ పతాకంలో రాట్నాన్ని తీసి అశోక ధర్మ చక్రాన్ని చిహ్నంగా ఉంచారు. ఈ చిహ్నం మార్పు తప్పితే పింగళి వెంకయ్య రూపొందించిన జెండానే ఇప్పటికీ భారతదేశమంతా రెపరెపలాడుతూనే ఉ%శీ%ది. వెంకయ్య గారు నెల్లూరులో వజ్రకరూరు, హంపిలలో వజ్రాల గురించి పరిశోధన చేసి అనేక నూతన విషయాలను వెలికితీశారు. ఈ పరిశోధన చిరకాలం గుర్తుండే విధంగా "వజ్రపుతల్లి రాయి" అనే అద్భుతమైన గ్రంథాన్ని రాశారు. ఇది చక్కని ప్రాచుర్యం పొంది అందరి ప్రశంసలు అందుకున్నారు. వీరు చేసిన పరిశోధనలకు గుర్తింపుగా స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం ఖనిజ పరిశోధక శాఖ ముఖ్య సలహాదారుగా నియమించి తగిన గుర్తింపును, గౌరవాన్ని ఇచ్చింది. ఇలా వీరు ఈ పదవిలో ఐదు సంవత్సరాలు విశిష్ట సేవలందించారు. ఇంకా వీరి సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఐదు రూపాయల తపాలా స్టాంప్ కూడా విడుదల చేసి వారి మీదున్న అభిమానాన్ని చాటుకుంది.

మన భారతదేశానికి ఓ చక్కని అందమైన జెండాను రూపొందించిన ఈ నిస్వార్ధ ప్రజా సేవకుడు ఏ రోజు కూడా అధికారాన్ని కానీ ఏ పదవి ఆశించకుండా నిజాయితీగా నిండు మనసుతో తన సేవలందించారు. చనిపోయే ముందు తన చివరి కోరికను వెల్లడిస్తూ తాను చనిపోయిన తర్వాత త్రివర్ణ పతాకాన్ని తన భౌతిక కాయంపై కప్పి స్మశాన వాటికకు చేరుకున్నాక ఆ జండాను తీసి అక్కడ ఉన్న రావి చెట్టుకు కట్టండి అని చెప్పి తన చివరి కోరికను వెల్లడించారు. జెండాను భారతమాతకు కానుకగా అందించిన ఈ నిస్వార్ధ ప్రజా సేవకుడు 1963 జూలై 4న భారత మాత పాదాల చెంతకు చేరారు. త్రివర్ణ పతాకం భారత మాత చేతిలో రెపరెపలాడుతున్న అంతకాలం పింగళి వెంకయ్య గారు చిరంజీవిగానే ఉంటారు.



**పింగళి భాగ్యలక్ష్మి, గుంటూరు కాలమిస్టు రచయిత్రి**
**ఫోన్ నెంబర్. 9704725609**

## తల్లిపాలకు మించిన ఆహారం లేదు...

# తల్లిపాలకు ప్రత్యామ్నాయం కానరాదు




### ఆగస్టు 1నుండి 7వరకు...
### తల్లిపాల వారోత్సవాల సందర్భంగా....

పిల్లలకు తల్లిపాలు అత్యంత శ్రేష్ఠమనీ, చంటి పిల్లలకు చనుబాలిస్తేనే తల్లికి జన్మ ధన్యమైనట్లనీ, పాలిచ్చేతల్లి ఉంటే చంటిపిల్లలకు ఇంక ప్రపంచంలో ఏమీ అవసరం లేదనీ ఒకనాడు భావించే వారు. పిల్లల్ని కనడం, పాలివ్వడం ఒక వరంగా, మాతృత్వానికి పరాకాష్టగా భావించేవారు ఆనాడు. తల్లిపాల ద్వారా ప్రపంచం లోని క్షీరదాలు తమ పిల్లలను తమ పాలతోనే పెంచుతున్నప్పటికీ, ప్రకృతి సహజంగా ప్రసాదించిన తల్లి పాలను ఉపయోగించుకోక పోవడం మానవజాతి పరిణామంలో ఒక చిత్రాతి చిత్రమైన పరిస్థితి.

నేడు వివిధ కారణాల వల్ల తల్లిపాలకు ప్రత్యమ్నాయం అనుసరించడం అత్యంత బాధాకరం. తల్లిపాలను భారత దేశంలో కేవలం 37 శాతం మంది పిల్లలే ఆరునెలల వరకు తాగుతున్నారు. అంటే పిల్లలకు ఎంత తక్కువ పాళ్ళల్లో తల్లి పాలు అందిస్తున్నారో అర్ధం అవుతోంది. కారణం తల్లిపాల గొప్పతనం తెలియక పోవడం కావచ్చు, కొంతమంది వక్షోజాలు అందం తగ్గుతుందనో, లేదా ఇచ్చే వెసులుబాటు లేకపోవడమో కానీ చాలామందిశిశువులకి తల్లిపాలరుచి అందడంలేదు. నిజానికి చనుబాలు పిల్లలకు ప్రత్యేక ఔషధంగా పనిచేస్తాయి. తల్లిపాలను సరిగ్గా పిల్లలకు ఇవ్వగలిగితే ఏటా 8.23 లక్షల మంది పిల్లలను ఐదేళ్ల లోపు మరణించ కుండా కాపాడు కోవచ్చు. పిల్లలకు చనుబాలు ఇవ్వక పోవడం వల్ల, రొమ్ము కేన్సర్లతో మరణిస్తున్న మహిళల సంఖ్య 20 వేల వరకు ఉంది అంటే ఈ సమస్య ఎంత ఎక్కువగా ఉందో అర్ధం చేసుకోవచ్చు.

తల్లి పాల విశిష్టతను తెలిపే రీతిలో ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగష్టు నెల మొదటి వారం రోజులు తల్లిపాల వారోత్సవాలుగా వాబా (వరల్డ్ అలైన్స్ ఫర్ బ్రెస్ట్ ఫీడింగ్ ఎక్షన్ ) సంస్థ పర్యవేక్షణలో డబ్ల్యు. హెచ్.ఓ, యునిసెఫ్, బి.పి.ఎన్.ఐ వంటి అంతర్జాతీయ, జాతీయ సంస్థల అనుబంధంగా జరుపు తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. పుట్టిన పసి పిల్లలకు శక్తితో పాటు, శారీరక అనారోగ్య సమస్యలు, మానసిక పరమైన సమస్యలను తల్లి పాలు దరిచేర నియ్యావు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో పలు విధాలైన ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శిశువుకు తల్లిపాలను మించిన ఆహారం లేదు. ప్రోటీన్లు, విటమిన్లతో కూడిన తల్లిపాలను తాగించినప్పుడే బిడ్డ ఆరోగ్యంగా పెరగ గలుగుతుంది. తల్లి పాలలో కార్బోహైడ్రేట్స్ 7.1%, ఫాట్స్ 4.5%, ప్రోటీన్స్ 0.9%, మినరల్స్ 0.2%, డైజెస్టివ్ ఎంజైమ్స్, హార్మోన్లు, విటమిన్లు, యాంటీ బాడీలు, లింఫోసైట్లు ఉంటాయి. అందుకే తల్లిపాలను తప్పని సరిగా తాగించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేస్తోంది. కన్న బిడ్డకు తల్లిపాలు పట్టించడం చాలా అవసరం.

తల్లి పాలు తాగడం వల్ల పుట్టిన బిడ్డ రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కనుక బిడ్డకు కనీసం ఆరు నెలలు నిండే వరకైనా తల్లి పాలు తప్పనిసరిగా ఇవ్వాలని వైద్యులు సూచిస్తుంటారు. మార్గదర్శకాల ప్రకారం 6 నెలల తర్వాత చనుబాలు మరిచి పోయేలా చేసి మరో ప్రత్నామ్నాయ ఆహారం ఇవ్వడం ప్రారంభించాలి. బిడ్డకు అవసరమైన పోషకాలు తల్లిపాల ద్వారా లభించాక, ఇతర ఆహారాల ద్వారా పిల్లలకు పోషకాలను అందించాలి. తల్లి బిడ్డకు తన చను పాలు ఇవ్వడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుంది. అంతేకాకుండా తల్లికి కూడా మేలు జరుగుతుంది. తల్లిపాలు పట్టించడం వల్ల శిశుకు ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ, డయేరియా, వాంతుల సమస్య నుంచి రక్షణ లభిస్తుంది. పిల్లలు పెద్దయ్యాక ఊబకాయం, మరికొన్ని ఇతర అనారోగ్య సమస్యల ముప్పు తగ్గుతుంది. తల్లికి రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. ప్రసవమయిన మొదటి రోజు నుండీ నాలుగు రోజుల వరకూ రొమ్ముల నుండీ చిక్కటి పసుపు పచ్చటి ద్రవం స్రవిస్తుంది. దీనిని కొలోస్ట్రమ్ లేదా "ముర్రుపాలు" అంటారు.

ఆ తర్వాతే తెల్లటి పాలు వస్తాయి. ఈ ముర్రుపాలు శిశువులకు చాలా ముఖ్యం. మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా బిడ్డకు జీర్ణకోశ సంబంధిత సమస్యలు ఉండవు. జీర్ణకోశ వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. చాలా తేలికగా అరుగుదల జరుగుతుంది. బిడ్డకు మలబద్ధక సమస్య ఉండదు. తల్లిపాల వలన ఆస్తమా, చెవి సంబందించిన వ్యాధులు రాకుండా కాపాడుతుంది. తల్లిపాల వలన... స్థూలకాయం ఉండదని శాస్త్రవేత్తల పరిశోధన వలన తేలింది. తల్లిపాలు..పిల్లల దశలో లుకేమియా వ్యాధి రాకుండా, అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధి పెద్ద వయస్సులో రాకుండా కాపాడుతుంది. తల్లిపాలు – పిల్లల తెలివి తేటలను పెంచుతుంది. తల్లి పాలలో చాలా ఫాటీ ఆసిడ్స్ ఉన్నందున, ఇవి పిల్లలలో మెదడు పెరుగుదలకు ఉపయోగ పడుతుంది. తల్లి పాలకు ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు. తల్లి ఒడిలో బిడ్డ ఉన్నందున బిడ్డ చాలా అనుకూలమైన స్థితిలో ఉంటుంది.

తల్లి బిడ్డల మధ్య బాంధవ్యం పెరుగుతుంది. అలాగే తల్లికి కల లాభాలలో తల్లిపాలు ఇచ్చినందు వలన తల్లికి ప్రసవానంతర సమయంలో బరువు తగ్గుటకు దోహద పడుతుంది.

మానసిక వత్తిడిని తగ్గించి బాలింత దశలో రక్తస్రావాన్ని తగ్గిస్తుంది. తల్లికి రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ లాంటివి రాకుండా స్త్రీని కాపాడుతుంది. ఎంత ఎక్కువ కాలం తల్లి బిడ్డకు పాలు ఇస్తే అంత మంచిది. వ్యాధులు నుండి అంతే ఎక్కువ కాపాడుతుంది. ఆవు లేక గేదె పాలు తీసుకున్న పిల్లలు ఎక్కువ అలర్జీ సమస్యలకు గురి అవుతారు.



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

# ఇవి రోగనిరోధక వ్యవస్థను నాశనం చేస్తాయా..?

మంచి ఆహారం తీసుకోవడం మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి ఒక మార్గం. దీని ప్రకారం, చాలా మంది వివిధ ఆహారాలను ప్రయత్నిస్తారు. పోషకమైన ఆహారం మీ రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది మరియు వ్యాధి నుండి మిమ్మల్ని కాపాడుతుంది. కరోనా వైరస్ మహమ్మారి సమయంలో అందరూ కోరుకునేది ఇదే. వ్యాధికారక క్రిముల నుండి రక్షించడానికి రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తినడం. అయితే, కొన్ని ఆహారాలు మీకు విరుద్ధంగా ఉండవచ్చు. అటువంటి ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం మీ రోగనిరోధక వ్యవస్థ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. ఆరోగ్యంగా ఉండాలంటే మనం ఏ ఆహారాలు తినాలి అనే దానిపై దృష్టి సారిస్తే, మన ఆరోగ్యాన్ని నాశనం చేసే విషయాలను మనం మరచిపోతాము. పోషకాలు తక్కువగా ఉన్న ప్రాసెస్ చేసిన ఆహారాలు మీ రోగనిరోధక వ్యవస్థకు అంతరాయం కలిగిస్తాయని గుర్తుంచుకోండి. మీ రోగనిరోధక శక్తిని కాపాడుకోవడానికి మీరు దూరంగా ఉండవలసిన కొన్ని ఆహారాల గురించి ఇక్కడ మీరు చదువుకోవచ్చు. చక్కెరను ఇష్టపడని వారు ఉండరు. అయితే, అతిగా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మీ రోజువారీ ఆహారంలో చక్కెరను చేర్చడాన్ని పరిమితం చేయండి. ఆ విధంగా మీరు మీ మొత్తం ఆరోగ్యంలో సానుకూల మార్పును చూడవచ్చు. చక్కెర అధికంగా ఉన్న ఆహారాన్ని తినడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి మరియు ట్యూమర్ నెక్రోసిస్ ఆల్ఫా, సి-రియాక్టివ్ ప్రోటీన్ మరియు ఇంటర్‌లుకిన్-6 వంటి ఇన్ఫ్లమేటరీ ప్రోటీన్‌ల ఉత్పత్తిని పెంచుతుంది. ఇవన్నీ మీ రోగనిరోధక వ్యవస్థను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. అదనంగా,



అధిక రక్తంలో చక్కెర స్థాయిలు మీ గట్‌లోని బ్యాక్టీరియా పనితీరును ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి మరియు అసమతుల్యతకు కారణమవుతాయి. ఇది మీ రోగనిరోధక వ్యవస్థను ప్రభావితం చేస్తుంది మరియు మీ శరీరాన్ని ఇన్ఫెక్షన్‌కు గురి చేస్తుంది.

ఉప్పు శరీరాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేసే మరొక పదార్థం. చిప్స్ మరియు బేకరీ ఐటమ్స్ వంటి ఆహారాలలో ఉప్పు ఎక్కువగా ఉంటుంది. శరీరంలో అధిక ఉప్పు వాపును పెంచుతుంది మరియు రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది.

అందువల్ల, మీ రోజువారీ ఆహారంలో ఉప్పు తీసుకోవడం పరిమితం చేయడం ఉత్తమం. వేయించిన లేదా వేయించిన ఆహారాలు అధునాతన గ్లైకేషన్ ముగింపు ఉత్పత్తులు అని పిలువబడే అణువుల సమూహంలో ఎక్కువగా ఉంటాయి. ఇవి మీ కణాలకు హాని కలిగిస్తాయి. ఇవి వాపుకు కారణమవుతాయి మరియు శరీరం యొక్క యాంటీఆక్సిడెంట్ వ్యవస్థలు, కణాలు మరియు పేగు బాక్టీరియాను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి.

## భారత రక్షణ మంత్రిని కలిసిన టిఆర్టిఎఫ్ మరియు ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు



**ఢిల్లీ బ్యూరో జూలై 31 (ప్రజామంటలు)**
తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్ఎఫ్) కావలి అశోక్ కుమార్, కటకం రమేష్, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపిటిఎఫ్-1398) సంపత్ బాబు, ఇండియన్ పబ్లిక్ సర్వీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఐపిఎస్ ఈఎఫ్) విపి మిశ్రా, అతుల్ మిశ్రా, సురేష్ రావత్, సతీష్ పాండే, రిషబ్ తివారీ లు భారత రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ ను కలిసి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు పరచడం, రెగ్యులర్ పే స్కేల్ పై ఉద్యోగాల నియామకం, నేషనల్ పే కమిషన్ తదితర అంశాలు వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. సుమారు 20 నిమిషాలు వారితో సిపిఎస్ ఉద్యోగుల సాధకబాధకాలు, కాంట్రిబ్యూటరీ, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యొక్క ఆర్థిక పరిస్థితులు మరియు ప్రస్తావనకు తెచ్చిన ఉద్యోగులకు సంబంధించిన వివిధ అంశాలు సావధానంగా వారు వినడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నేషనల్ పెన్షన్ స్కీం పై ఒక విధాన నిర్ణయం తీసుకుంటుందని ఈ సందర్భంగా వారు హామీ ఇవ్వడం జరిగింది. ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు విధానం పైన వారు వారికి న్యాయం చేసేందుకు సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు కావలి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి కటకం రమేష్.

## కరెన్సీపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని పార్లమెంట్‌లో విజయసాయిరెడ్డి కి డా. జేరిపోతుల పరశురామ్ వినతి



**జనగామ జూలై 31 (ప్రజామంటలు):**
కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోముద్రించాలని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా. జేరిపోతుల పరశురామ్ పార్లమెంట్, రాజ్యసభ సభ్యులను, కేంద్ర మంత్రుల ఇంటికి సైకిల్ యాత్ర ద్వారా కలసి పార్లమెంట్ లో బిల్లు పెట్టుటకు సైకిల్ యాత్ర చేపట్టారు. 2వ రోజు వై యస్ ఆర్ సి పి రాజ్యసభ ఫ్లోర్ లీడర్ విజయసాయి రెడ్డి ని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, బీద మస్తాన్ రావును పార్లమెంట్ హౌస్ లో కలసి వినతి పత్రం అందజేశారు. కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి కి రెండు సార్లు కలసి వినతి పత్రం ఇవ్వగా అసెంబ్లీ లో తీర్మానం చేసి రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి లేఖ వ్రాస్తానని ఇచ్చిన మాట నెరవేర్చాలని అయన కోరారు. ఈ సందర్భంగా విజయ సాయి రెడ్డి మాట్లాడుతూ ఈ అంశంపై కట్టుబడి ఉన్నామని, పార్లమెంట్లో అమలాపురం ఎంపీ చింత అనురాధ మాట్లాడాలని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ.... పార్లమెంట్లో తమ తోటి రాజ్యసభ సభ్యులను కూడగట్టి ఈ అంశంపై కొట్లాడుతామని అదేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అసెంబ్లీలో తీర్మానం చేయుటకు కృషి చేస్తామని అన్నారు.

## జిరాక్స్ డబ్బాను ధ్వంసం చేసిన వ్యక్తులను వెంటనే శిక్షించాలి



**ఎల్కతుర్తి జులై 31 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో జిరాక్స్ సెంటర్ ఏర్పాటు చేయడానికి అంబేద్కర్ కూడలి వద్ద జిరాక్స్ డబ్బా ఏర్పాటు చేసుకున్నందుకు అంబాల జనార్ధన్ వారి కుటుంబ సభ్యులు ముగ్గురు వ్యక్తులతో రాత్రిపూట ఎవరూలేని సమయంలో జిరాక్స్ డబ్బాను అమానుషంగా పగలగొట్టారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ విధంగా అన్యాయాలు జరుగుతున్నా కూడా పోలీసు శాఖ వారు చర్యలు తీసుకోకపోవడం గమనార్ధకం. అడిగిన వారిపై ఇష్టానుసారంగా బూతులు తిడుతూ తాగి వచ్చి జిరాక్స్ డబ్బా ను అమానుషంగా కర్రలతో కొట్టి ఖరాబ్ చేయడం జరిగింది. గవర్నమెంట్ అంబేద్కర్ స్టాచ్ వద్ద జిరాక్స్ డబ్బా పెట్టుకున్నందుకు రాత్రి సమయాలలో పగలగొట్టడం జరిగింది. ఇందుకుగాను 50 వేల రూపాయల నష్టం వాటిల్లింది. ఇటువంటి దుర్మార్గమైన దాడులు జరిగినప్పటికీ కూడా పోలీస్ శాఖ దృష్టికి తీసుకెళ్లిన కూడా పట్టించుకోకపోవడం గమనార్హం. వెంటనే పోలీస్ వారు మేల్కొని దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా బాధితులు కోరడం జరిగింది.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

### - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి




**జమ్మికుంట జూలై 31 (ప్రజామంటలు)**
వారం రోజుల పాటు కురిసిన భారీ వర్షాల మూలంగా జిల్లాలో పెద్ద ఎత్తున పంట నష్టంతో పాటు ఇండ్లు కూలిపోయాయని వెంటనే అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వోతుకులగూడెం చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.... సాధారణ వర్షపాతం కంటే అధిక వర్ష పాతంతో పాటు లోయర్ మానేరు డాం గేట్లు ఎత్తివేయడం, కలవాల ప్రాజెక్టు తెగిపోవడం కొన్ని చెరువుల మత్తడులు తెగిపోవడం మూలంగా మానేరు నది ప్రవాహం అధికం కావడం వలన నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన చెక్ డ్యాములు కొట్టుకపోవడం మూలంగా పెద్ద ఎత్తున వేలాది ఎకరాల్లో పంటలకు ఇసుకమేటలు పెట్టాయని అన్నారు. ఇసుక మేటలు పెట్టిన ప్రాంతాలను రెవెన్యూ అధికారులు సర్వే చేసి రైతులకు అద్దులు నిర్ణయించి పంట నష్టపోయిన రైతంగానికి ఎకరానికి 30 వేల రూపాయల చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు కూలిపోయిన వారిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గృహలక్ష్మి పథకం కింద వెంటనే ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వేసిన పంటలు అధిక వర్షాలతో కొట్టుకుపోయాయని వరి వేసిన రైతులకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది అన్నారు. ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరదల కారణంగా తెగిన చెరువుగట్లను చెక్ డ్యాములను వెంటనే పునర్ నిర్మించాలని, రహదారులను వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలతో సాగుచేసిన వరి,పత్తి మొక్కజొన్న, మిరప తోటలు, కూరగాయ తోటలు 10 లక్షల ఎకరాల పంటలు కొట్టుకుపోయాయని వెంటనే ఈ రైతంగానికి విత్తనాలు మరియు ఎరువులు ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన సమయంలో పంటల బీమా పథకాన్ని అమలు చేసి ఉంటే కొంత రైతులకు ఉపశమనం దక్కేది అన్నారు. ఇప్పటికైనా సర్వే నెంబర్ యూనిట్ గా తీసుకొని పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్, రాము, దొండిగారు సతీష్, కిషోర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి జిల్లా కారోబార్ల వినతి



**జగిత్యాల జూలై 31 (ప్రజామంటలు):** తమ డిమాండ్ల సాధన కోసం సహకరించాలని కోరుతూ జగిత్యాల జిల్లా కారోబార్ల సంఘ నాయకులు సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణతో పాటు గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలను గుర్తించాలన్నారు. మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. దశాబ్దాలుగా గ్రామ పంచాయతీల అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న కారోబార్లను బిల్ కలెక్టర్లుగా, సహాయ కార్యదర్శులుగా నియమించాలనీ అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పారిశుధ్య సిబ్బంది, కారో బార్ల కృషితో గ్రామాల పారిశుధ్య నిర్వహణ, హరితహారం తదితర అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో అవార్డులు సాధిస్తు, వారి సేవలను గుర్తించకపోవడం దురదృష్టకరం అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించేలా శాసన మండలి సభలో చర్చ లేవనెత్తి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.

## జగిత్యాల వాసవి గార్డెన్స్ లో బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ శర్మ చే ప్రారంభమైన భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం





**జగిత్యాల జూలై 31 (ప్రజామంటలు):**
అధిక శ్రావణమాసం పురస్కరించుకొని స్థానిక వాసవి గార్డెన్స్ లో ప్రముఖ వ్యాపారవేత్త ఊటూరి అశోక్ బాబు, రమాదేవి, దంపతులు ప్రముఖ భాగవత, పౌరాణిక, వేద పండితులు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ శర్మ చే భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం ఈరోజు ప్రారంభమైంది. ఉదయము భాగవత గ్రంథాలను స్థానిక అయ్యప్ప దేవాలయం, మరియు సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం నుండి మంగళ వాయిద్యాలతో సంతోష్ శర్మ ఊ టురిఅశోక్ బాబు, రమాదేవి దంపతులు తీసుకువచ్చారు. ఈ జ్ఞానయజ్ఞంలో పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. సంతోష్ శర్మ భాగవత మహత్యం గురించి వ్యాసభగవానుడు ఈ గ్రంథాన్ని ఎందుకు వ్రాశాడు. దాని వైశిష్టం గురించి, భీష్మాచార్యుని భక్తి, కుంతిదేవి భక్తి, విషయాలను ఈరోజు కళ్ళకు కట్టినట్టు వినిపించారు .ఈనాటి కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య, వాస్తు, పౌరాణిక, వేద పండితులు, నంబి వేణుగోపాచార్య కౌశిక జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో తీగుళ్ల విషుశర్మ, పాలేపు చంద్రశేఖర శర్మ, మహాదేవ శర్మ, పాముపట్టి రవీందర్, కోటగిరి చంద్రశేఖర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, రాచకొండ సుధాకర్, సత్యవతి, ఓంకార్ నాథ్, మంచాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయం కొరకు కేంద్రం తక్షణమే ఐదువేల కోట్లు అందించాలి

**జనగామ జూలై 31 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన తెలంగాణ రాష్ట్రంలో పత్తి, వరి, కూరగాయలు, పళ్ళ తోటలు వేల ఎకరాల్లో దెబ్బతిన్నవి. ఈ పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవడం కోసం తెగిపోయిన చెరువులు కుంటలు, రోడ్లు మరమ్మతుల కోసం ఇల్లు కోల్పోయిన వారికి సహకారం అందించుటకు చనిపోయిన కుటుంబాలకు సహకారం అందించుటకు కేంద్ర ప్రభుత్వం తక్షణ సహాయం కింద 5వేల కోట్లు వెంటనే విడుదల చేసి తెలంగాణ ప్రజలు ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జనగామ జిల్లా జనగామ మండలం గానుగపాడు గ్రామంలో వారి పత్తి పంటలను పరిశీలించి అనంతరం అల్ ఇండియా కిసాన్ సభ అధ్యక్షులు



అన్నను మొల్ల, వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా కార్యదర్శి బి. వెంకట్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెసరకాయల జంగారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. కనకారెడ్డి, జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు సాంబరాజు యాదగిరి, నరేందర్, శ్రావణ్, లలిత, వరలక్ష్మి, ధర్మభిక్షం, బి. శ్రీరాములు, కే గట్టయ్య, జి. మల్లయ్య, బి. విష్ణు, పి. శ్రీకాంత్ పాల్గొన్నారు.



బీర్పూర్ మండలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత. స్వామి వారి కృపతో జగిత్యాల జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలు, సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని జెడ్పీ చైర్మెన్ ప్రార్థించారు.



భీమదేవరపల్లి మండలం చంటయ్యపల్లి తండాలో పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న.. గడపగడప కాంగ్రెస్.. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి. అన్నదాతకు అండగా ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతు సంక్షేమ పథకాలతో రైతులు రాజులు అవుతారని అన్నారు.



జగిత్యాల డిపోలో డిప్యూటీ సూపర్డెంట్ మెకానికల్ తాహెర్ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రీజనల్ మేనేజర్ సుచరిత. ఇదే కార్యక్రమంలో భాగంగా డిపోలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసపత్రాలు, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమానికి డిపో మేనజర్ నర్సప్ప, ఎంఎఫ్. ఏఎంటి డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.




జనగామ రూరల్ సిఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డిని రఘునాథపల్లి సర్కిల్ కార్యాలయంలో కలిసి మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్టులు గువ్వ జైహింద్ (ఈనాడు), పుల్ల రవి (సాక్షి), చింతకింది కృష్ణమూర్తి (నవతెలంగాణ).

## గుమ్లాపూర్‌లో పౌర హక్కుల దినోత్సవం



**చొప్పదండి జూలై 31 (ప్రజామంటలు):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామం నందు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం జరిపారు. ఇట్టి కార్యక్రమానికి అధ్యక్షులు చిలుక రవీందర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు మాట్లాడుతూ.... సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, స్వేచ్ఛకు, ఇతరులతో సోదర భావంతో మెలగడానికి, అభివృద్ధికి, సమానత్వానికి, హక్కులకై నిర్వహించే మంచి ప్రభుత్వ కార్యమని, ఇట్టి కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీలే కాకుండా గ్రామ ప్రజలందరూ హాజరై అట్టడుగు వర్గాల అభివృద్ధికి తోడ్పడాలని, వారి యొక్క చట్టాలను, హక్కుల గురించి తెలుసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం వారికి అందించుచున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు, వారు సాధించుచున్న ప్రగతి గురించి వివరించారు. ఇట్టి కార్యక్రమానికి రజిత, తాసిల్దార్, స్వరూప ఎంపీడీవో, గుమలాపూర్ సర్పంచ్ అప్పిడి సౌజన్య శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, ఎస్సై ఉపేందర్, ఆర్ఐ అరుణ్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

## కొత్తకొండలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన జెడ్పిటిసి వంగ రవి



**భీమదేవరపల్లి జూలై 31 (ప్రజామంటలు):** మండలంలోని కొత్తకొండలో మంగళవారం సిసి రోడ్డు పనులను జెడ్పిటిసి వంగ రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కోటాలో 5 లక్షలు, జెడ్పిటిసి కోటాలో 12 లక్షలు, ఎంపీటీసీ కోటా నుండి 2 లక్షలు మొత్తం 17 లక్షల నిధులతో కొత్తకొండలోని ఎస్సీ, బీసీ కాలనీలలలో రోడ్డు పనులు ప్రారంభించారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లంకపల్లి భాస్కర్, సర్పంచ్ దూడల ప్రమీల సంపత్, ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్, ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ, వీరభద్ర స్వామి దేవస్థానం చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు బియ్యం పంపిణీ చేసిన జువ్వాడి నర్సింగా రావు



**కోరుట్ల టౌన్ జులై 31 (ప్రజామంటలు):** నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని పెద్దవాగు పరివాహక ప్రాంతమైన సంగెమ్ తోవలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు ఇల్లు నేలమట్టమై పలువురు నిరాశ్రయులు కాగా వారిని చూసి చలించిపోయిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు వారికి తన సొంత ఖర్చుతో బియ్యం పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తీవ్రమైన వరదల వల్ల నష్టపోయి నిరాశ్రయులైన వారికి ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ ఖర్చుతో సొంత ఇంటిని నిర్మించి ఇస్తామని ఈ సందర్భంగా జువ్వడి నరసింగ రావు ఈ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు తక్షణ సహాయంగా 10,000 రూపాయలు సహాయం చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఉపాధ్యక్షులు ఎం ఏ నయిం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ ఖయ్యుమ్ భాయ్ మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం, కార్యదర్శులు మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్, షకీల్, సోహైల్, జబ్బార్, రియాజ్, జాగిలం భాస్కర్, బన్న రాజేష్, ముజబిత్, అన్వర్, గనిభాయ్, చిట్యాల అశోక్, దామ కొండయ్య, వాసం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు రూ.15.38 కోట్లు ఎగవేత!

అనంతపురం: గర్భిణులకు సీమంతం... చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాలు ఎంతో కీలకం. ఉమ్మడి అనంత జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ రెండూ క్రమం తప్పకుండా ప్రతినెలా నిర్వహిస్తున్నారు. వీటికయ్యే ఖర్చు అంగన్‌వాడీ సిబ్బందే చేతి నుంచి పెడుతున్నారు. బిల్లు పెట్టినా ఎప్పుడు మంజూరవుతుందో తెలీదు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆ రెండింటినీ తప్పకుండా నిర్వహించాల్సిందే. కార్యకర్తలకు వచ్చేదే అరకొర వేతనం.. ఇది కూడా ఏ రెండు మూడు మాసాలకోసారి వస్తుంది. అయినా సరే.. సీమంతం, అన్న ప్రాసన కార్యక్రమాలను ఒక పండుగలా నిర్వహిస్తున్నారు. బిల్లులు పెడితే నిర్దేశిత మొత్తం వస్తుందో రాదో అనుమానమే. ఇదే తరహాలోనే ప్రభుత్వం రూ.15.38 కోట్లు ఎగనామం పెట్టేందుకు తెరవెనుక మంత్రాంగం సాగిస్తోంది. పాత నెలలకు సంబంధించి బకాయిలు ఇవ్వకుండా.. తర్వాత నెలలకు ఇవ్వడంపై అనుమానాలు నెలకొన్నాయి. బకాయి బిల్లులు అడిగితే తాఖీదులు ఇచ్చే పరిస్థితి తలెత్తింది. ఈ బకాయిలపై అంగన్‌వాడీల సంఘం నాయకులు కూడా నోరు మెదపడం లేదు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతినెలా సీమంతం, అన్న ప్రాసన కార్యక్రమాలు జరుగుతాయి. వీటి నిర్వహణకు రూ.3.08 కోట్లు కేంద్రాల నిర్వాహకులకు రావాల్సి ఉంటుంది. కొవిడ్ కారణంగా 2020 మార్చి నుంచి 2021 అక్టోబరు దాకా మొత్తం 20 మాసాలకు పైసా బిల్లు చెల్లించలేదు. 2021లో అంగన్‌వాడీ కేంద్రాలు తెరుచుకున్నాయి. అప్పటి నుంచి యథాప్రకారమే సీమంతం, అన్న ప్రాసన జరిగాయి. కానీ, 2022 ఏప్రిల్ నుంచి అక్టోబరు దాకా బకాయి బిల్లు చెల్లించారు. అంతకముందు ఐదు నెలల బిల్లుపై సందిగ్ధం నెలకొంది. సీమంతం, అన్న ప్రాసన ఈవెంట్లకు నెలకు రూ.250 చొప్పున రూ.500 ఇవ్వాలి. ఉమ్మడి జిల్లాలో 17 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 5,126 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఇందులో గర్భిణులు 27,623 మంది ఉండగా ఏడాది వయసులోపు పిల్లలు 60 వేల దాకా ఉన్నారు. గర్భిణులకు ఐదో నెలలో సీమంతం చేస్తున్నారు.



ఈ కార్యక్రమాలు ప్రతి నెలా అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రభుత్వం ఎప్పుడో ఒకసారి ఇస్తుందన్న నమ్మకం, భరోసాతో చేతి నుంచే ఖర్చు పెడుతున్నారు. ఆ రెండు కార్యక్రమాలకు 2020 మార్చి నుంచి బిల్లులు చెల్లించాలి. కానీ, కొవిడ్ రావడంతో కేంద్రాలు బంద్ అయ్యాయి. 2020 మార్చి 2021 అక్టోబరు దాకా.. అంటే 20 మాసాలు కేంద్రాలను తెరవలేదు. ఈ ఇరవై మాసాలకు రూ.61.51 కోట్లు అవుతుంది. ఈ మొత్తాన్ని ఇవ్వనట్లేనని స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. 2021 నవంబరులో కేంద్రాలను తెరిచారు. అప్పటి నుంచి ప్రతినెలా రూ.500 చొప్పున బిల్లు చెల్లిస్తూ రావాలి. అయితే.. 2021 నవంబరు నుంచి 2022 మార్చి దాకా.. ఐదు నెలలను విస్మరించారు. 2022 ఏప్రిల్ నుంచి అక్టోబరు దాకా.. ఏడు నెలలు బిల్లు ఇటీవలే అంగన్‌వాడీ కార్యకర్తల ఖాతాల్లో జమ చేశారు. బకాయి పడిన ఐదు నెలలకు రూ.15.38 కోట్లు జమ అవుతుంది. ఈ మొత్తానికి ఎగనామం పెట్టినట్లేనని కార్యకర్తలు భావిస్తున్నారు. చేతి నుంచి పెట్టిన డబ్బు కూడా ఇవ్వకపోతే ఎలా అంటూ కార్యకర్తలు పెదవి విరుస్తున్నారు.

## పదేళ్లుగా ప్రకటనలకే పరిమితం!



పెనుమూరు: పెనుమూరు మండలంలోని జలాశయం దిగువన ఉన్న ఖాళీ స్థలంలో చేపపిల్లల పెంపకం కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ తంతు జరిగి సుమారు పదేళ్లు దాటుతోంది. ఇక్కడ నీటి వనరులు సమృద్ధిగా ఉంటాయని భావించిన మత్స్యశాఖ అధికారులు భూమి కోసం రెవెన్యూ అధికారులకు ప్రతిపాదనలు పంపారు. అందుకు తగిన విధంగానే వారు జలాశయం వద్ద చిత్తూరు రోడ్డుకు సమీపంలోనే సుమారు రెండెకరాల భూమిని కేటాయిస్తూ సరిహద్దులు నిర్ణయించారు. రూ.5 కోట్లు అవసరమని జిల్లా అధికారులు రాష్ట్ర మత్స్యశాఖకు ప్రతిపాదనలు పంపారు. నిధులు మంజూరయ్యాయని అధికారులు ప్రకటించారు. ఇక్కడ నిర్మాణాలు చేపట్టి జిల్లా వ్యాప్తంగా కోటి చేప పిల్లలను సరఫరా చేయాలని నిర్ణయించారు. అయితే ఈ ప్రతిపాదనలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఉపాధికి మార్గం : చేప పిల్లల పెంపకం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వందలాది మందికి ఉపాధి మార్గం చేకూరనుంది. ఇక్కడి ఉత్పత్తి చేసే చేపపిల్లలను జిల్లాలోని సాగునీటి వనరుల్లో పెంచేందుకు తరలించాలనేది ఉద్దేశం. పిల్లల పెంపకం, వాటి సరఫరాకు సిబ్బంది అవసరం ఉంటుంది. అలాగే సాగునీటి వనరుల్లో చేపలను పెంపకం, వాటి విక్రయం ద్వారా పరోక్షంగా వేలాది మంది ఉపాధి పొందేందుకు అవకాశం ఉంది. ఈ విషయమై మత్స్యశాఖ చిత్తూరు డీడీ రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ..పనులు ప్రారంభించేందుకు నిధులు మంజూరు కాలేదన్నారు.

## ఫేస్ బుక్ మిత్రుల ఔదార్యం...

### బాధిత కుటుంబాలకు రూ. 1.26 లక్షల సాయం



(రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి జూలై 31 (ప్రజామంటలు బ్యూరో):** వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఇరువురి బాధిత కుటుంబాలకు ఫేస్ బుక్ మిత్రులు రూ. 1.26 లక్షలు సాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. ధర్మపురి మండల కేంద్రానికి చెందిన జక్కు ప్రవీణ్ గత 20 ఏళ్ల క్రితం ఓ రోడ్డు ప్రమాదంలో మరణించగా భార్య శ్రీదేవి తన కుమారుడు , కూతురును పోషిస్తూ తాత్కాలిక ఉద్యోగం చేస్తూ అద్దె ఇంట్లో ఉంటున్నారు. దురదృష్టవశాత్తు శ్రీదేవికి క్యాన్సర్ వ్యాధి సోకడంతో వైద్య ఖర్చులు భారంగా మారాయి. అలాగే వెల్గటూర్ మండల్ కిషన్ రావు పేట గ్రామానికి చెందిన శ్రావణ్ కుమార్ ఉపాధి కోసం దుబాయ్ వెళ్లి తిరిగి వచ్చి లారీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ, భార్య ఇద్దరు పిల్లను పోషిస్తూ, అద్దె ఇంట్లో ఉండేవారు. నాలుగు నెలల క్రితం శ్రావణ్ కుమార్ గుండెపోటుతో మరణించడంతో భార్య సప్ప సింధుజ అదే అద్దె ఇంట్లో ఉంటూ, చిన్నపిల్లలైన ఇద్దరు కుమారులను పోషిస్తుండగా కుటుంబ పోషణ , ఇంటి అద్దె భారంగా మారింది. వీరి ఇరువురి కుటుంబాల సమస్యల్ని తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి జూలై 5న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి వారికి సాయం అందించాలని కోరాడు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు, ఇతర దాతలు కలిసి రూ. 1.26 లక్షలు ఓ బాధితురాలు బ్యాంకు ఖాతాకు పంపించగా, వాటిని రమేష్ బ్యాంక్ అధికారులతో కలిసి ఇరువురికి పంపిణీ చేయించారు.

## ముందుగా చెల్లిస్తేనే పురుగు మందులు

చిత్తూరు:చిత్తూరు గ్రామీణ మండలానికి చెందిన రైతులు వరి, మామిడి పంటలకు పిచికారీ నిమిత్తం పురుగు మందుల కోసం రైతు భరోసా కేంద్రంలో సంప్రదిస్తే.. లేవని సిబ్బంది సమాధానం ఇచ్చారు. ముందస్తు నగదు చెల్లిస్తే.. ఇండెంట్ పెట్టి.. తెప్పించి అందజేస్తామని చెప్పారు. బహిరంగ మార్కెట్లో ఏవి మంచివో.. ఏవి నాణ్యతతో కూడినవో తెలియడం లేదని రైతులు వాపోతున్నారు. రైతు భరోసా కేంద్రాల్లో సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల పంపిణీ చేస్తామని ప్రభుత్వ ఆర్భాటమే తప్ప.. క్షేత్రస్థాయిలో ఇందుకు భిన్నంగా కన్పిస్తోంది.పంటల సాగు ఇలా..చిత్తూరు జిల్లా ఉద్యాన పంటల సాగుకు ప్రసిద్ధి. మామిడి పంట 59 వేల హెక్టార్లు, మిగిలిన కూరగాయలు, పండ్ల తోటలు మరో 15–20 వేల హెక్టార్లలో సాగవుతున్నాయి. అలాగే వ్యవసాయ పంటలైన వరి, వేరుసెనగ, చెరకు, మొక్కజొన్న, పెసలు, ఉద్దులు తదితర చిరుధాన్యాల పంటలు ఖరీఫ్‌లో 89 వేల హెక్టార్లు, రబీలో 29 వేల హెక్టార్లలో సాగు చేస్తున్నారు. జిల్లాలో సుమారు 150–170 పురుగు మందుల దుకాణాలున్నాయి. ఏటా పురుగు మందుల వ్యాపారం రూ.కోట్లలో జరుగుతోంది. ప్రధానంగా పశ్చిమ ప్రాంత మండలాల్లో కూరగాయలు, పూలు, పండ్ల తోటలు విస్తారంగా సాగవుతుండగా..ఇక ప్రధాన వాణిజ్య పంట మామిడి సుమారు 59 వేల హెక్టార్లలో విస్తరించింది. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు పంటలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుండడంతో.. ఏ పంటకు ఎప్పుడు ఏ తెగులు, చీడపీడలు ఆశిస్తాయో తెలియని పరిస్థితి నెలకుంది. పంటలను కాపాడుకోవడానికి కర్షకులు పలు సస్యరక్షణ, మందులు పిచికారీ




చేస్తున్నారు. ప్రస్తుతం మామిడి సీజన్ ప్రారంభమైంది.. ఈ తోటలకు రైతులు 4–5 సార్లు మందులు పిచికారీ చేస్తున్నారు. ఏది నాణ్యతతో కూడినది..ఏది నకిలీ పురుగు మందో తెలియక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించాల్సిన వ్యవసాయ శాఖ నామమాత్రపు నమూనాల సేకరణకే పరిమితమవుతోందనే విమర్శలున్నాయి. పురుగు మందులకు రైతులు రైతు భరోసా కేంద్రాల్లో ముందస్తుగా నగదు చెల్లిస్తే 24 గంటల్లో ఏపీ ఆగ్రోస్ ద్వారా ఆర్‌బీకేలకు సరఫరా చేస్తామని గత డిసెంబరులో వ్యవసాయ శాఖ ప్రకటించింది. అయితే ముందస్తు చెల్లింపులకు రైతులు ఆసక్తి చూపడం లేదు. రైతుభరోసా కేంద్రాలు ఆర్భాటాలకే తప్ప..వ్యవసాయానికి ఒరిగిందేమి లేదంటూ రైతులు వాపోతున్నారు. పురుగు మందులు కావలసిన రైతులు ఆర్‌బీకేల్లో ముందస్తు నగదు చెల్లిస్తే 24 గంటల్లో సరఫరా చేస్తాం. జిల్లాలో ఏ ఒక్క రైతు ఇలా చెల్లించలేదు.

## మూడు నెలల్లో ఏడు మాతృమరణాలు




రాజమహేంద్రవరం : జిల్లాలో గతేడాది అక్టోబరు నుంచి డిసెంబరు వరకు మూడు నెలల వ్యవధిలో ఏడు మాతృ మరణాలు సంభవించాయి. దీనిని జిల్లా ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలతో కలెక్టర్ మాధవీలత సమావేశం నిర్వహించారు. సరైన పర్యవేక్షణ ఉన్నప్పుడే మాతృమరణాలను నివారించగలమన్నారు. గర్భిణిగా నమోదు అయినప్పట్నుంచి నిర్వహించే పరీక్షల వివరాలు ఎంసీపీ కార్డులో పొందుపరిస్తే, తద్వారా తదుపరి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ఉంటుందని కలెక్టర్ అన్నారు. ప్రతి గర్భిణికి వైద్యులతో పరీక్షలు చేయించాల్సిన బాధ్యత ఆశ కార్యకర్తలు, క్షేత్రస్థాయి వైద్యసిబ్బంది తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదకరస్థితిలో ఉన్న గర్భిణుల విషయంలో డెలివరీ తేదీకి పదిరోజుల ముందుగానే రిఫరల్ ఆసుపత్రులకు తరలించాలన్నారు. రక్తం ఏడు గ్రాముల కంటే తక్కువ ఉన్నవారికి ముందు నుంచే ఐరన్ మాత్రలు అందించాలని, సమతుల్య ఆహారం తీసుకునేందుకు అంగన్‌వాడీ సేవలను వినియోగించుకునేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు

### కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చు

టంగుటూరు: ప్రస్తుతం పెరిగిన వైద్య సదుపాయాల దష్ట్యా కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని జిల్లా కుష్టు వ్యాధి నివారణ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎంజేపీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ కొమ్ము రాజారావు పేర్కొన్నారు.

స్థానిక వెంకటాయపాలెం రోడ్డులోనిఎంజేపీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం ఈ వ్యాధి పట్ల ప్రజలలో అంటరానితనం, ఓ రకమైన ఏహ్య భావం ఉండేదన్నారు, కానీ పెరిగిన వైద్య సదుపాయాల దష్ట్యా కుష్టు వ్యాధి ప్రస్తుతం అంటరానిది కాదని, దీనిని పూర్తిగా నిర్మూలించే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.

## అల్లర్ల ఘటనలో కేసులు ఎత్తివేయాలని వినతి



అమలాపురం పట్టణం: కోనసీమ జిల్లా పేరు మార్పు నేపథ్యంలో అమలాపురంలో జరిగిన అల్లర్ల ఘటనలో పెట్టిన కేసులు ఉపసంహరించుకునేలా చేయాలని మంత్రి విశ్వరూప్‌ను వైకాపా శెట్టిబలిజ ప్రజాప్రతినిధులు, నాయకులు కోరారు. అమలాపురంలో శెట్టిబలిజ సంఘ కన్వీనర్ కుడుపూడి సూర్యనారాయణరావు ఆధ్వర్యంలో వైకాపా నాయకులు మంత్రి విశ్వరూప్‌కువినతిపత్రం అందించారు. పార్టీలు, కులాలకు అతీతంగా అమాయకులపై నమోదుచేసిన కేసులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కేసులు ఎత్తివేయించేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పాఠశాలల పర్యవేక్షణలో సీఆర్‌పీలు కీలకం



ముమ్మిడివరం:పాఠశాలల పర్యవేక్షణలో సీఆర్‌పీలు కీలక పాత్ర పోషించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.వి.రవిసాగర్ సూచించారు. ముమ్మిడివరంలోని మండల వనరుల కేంద్రంలో జిల్లాస్థాయిలో సీఆర్‌పీలతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి డీఈఓ అధ్యక్షత వహించి మాట్లాడారు.మండలాలవారీగా సీఆర్‌పీలు క్షేత్రస్థాయిలో చేసిన పర్యటనలు, తనిఖీ రిపోర్టు ఆధారంగా సమీక్ష నిర్వహించి, పనితీరు మెరుగుపర్చుకోవాలని ఆదేశించారు. జాబ్‌ఛార్టు ప్రకారం సమగ్ర శిక్ష, పాఠశాల విద్యాశాఖ అమలుచేసే కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలుచేసేలా పాఠశాలల తనిఖీలు ఉండాలని సీఆర్‌పీలకు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం అమలు, జేవీకే పంపిణీ, 'నాడు–నేడు' పనులు తదితర అంశాలపై జిల్లా విద్యాశాఖాధికారి సమీక్షించారు.

## సహకార ఎన్నికలు ఇప్పట్లో లేనట్లే..?




అమలాపురం: గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు సేవలందించడంలో కీలకమైన సహకార సంఘాలకు ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించే అవకాశాలు కనిపించడం లేదు. చివరిసారిగా 2013లో ఎన్నికలు నిర్వహించారు. అయిదేళ్ల కాల పరిమితి అనంతరం మళ్లీ 2018లో నిర్వహించాల్సిఉండగా గత ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా పాత పాలక వర్గాలనే కొనసాగించింది. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని రద్దుచేసి త్రిసభ్య కమిటీలను తెరపైకి తీసుకొచ్చింది. 2021 అక్టోబరు, సెప్టెంబరు నెలల్లో సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని హడావుడి చేసినా నిర్వహించకుండా త్రిసభ్య కమిటీలనే కొనసాగించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 299 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు(పీఏసీఎస్) ఉన్నాయి. వీటి నిర్వహణ బాధ్యతలు చూస్తున్న త్రిసభ్య కమిటీల పదవీ కాలం జనవరి 31తో ముగియడంతో వాటినే మరో ఆరు నెలలు అంటే జులై నెలాఖరు వరకు పొడిగిస్తూ ప్రభుత్వం జీవో 81ను మంగళవారం విడుదల చేసింది. ఆరు నెలల క్రితం ఏర్పాటు చేసిన కమిటీల్లో పెద్దగా మార్పుచేర్పులు లేకుండానే పాతవారినే కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. రెండేళ్ల క్రితం సహకార సంఘాల ఎన్నికలకు కసరత్తు చేసినా ఆ ప్రక్రియ ఆగింది. 2020లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన సమయంలో వీటికి కూడా ఎన్నికలు నిర్వహిస్తారని అంతా ఊహించారు. జిల్లావ్యాప్తంగా సొసైటీల వారీగా ఓటర్ల జాబితాలు కూడా సిద్ధం చేశారు. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసినా ఎన్నికలు జరగలేదు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత పాలక వర్గాలను తెరపైకి తీసుకువచ్చింది. అప్పటినుంచి వీటి పదవీకాలం పొడిగిస్తూ వస్తున్నారు. మళ్లీ త్రిసభ్య కమిటీల పదవీకాలం మరో ఆరు నెలలపాటు పొడిగిస్తూ జీవో ఇవ్వడంతో ఈ ఏడాదికూడా సొసైటీలు త్రిసభ్య కమిటీలతోనే కొనసాగనున్నాయి.

గతంలో సహకార సంఘాల్లో సభ్యులుగా ఉన్న రైతులే వాటి అధ్యక్షులను ఎన్నుకునేవారు. సహకార సంఘాల అధ్యక్ష అభ్యర్థులుగా స్థానిక రైతులే ఉండేవారు. దీంతో వారు వీటిద్వారా రైతులకు మరిన్ని సేవలందించేవారు. వారికి రుణాలు,్గ సభ్యులు కృషిచేసేవారు. నాలుళ్లుగా అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులే సహకార సంఘాల ఛైర్మన్‌లుగా నియమితులవుతున్నారు. దీంతో పూర్తిస్థాయిలో సేవలందడం లేదనే వాదన రైతుల నుంచి వ్యక్తమవుతోంది. రైతు సంఘాలకు కూడా పార్టీ రంగు పులిమి, వాటిని నామినేటెడ్ పదవుల్లా మార్చేశారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. సహకార సంఘాల త్రిసభ్య కమిటీలను ఈ ఏడాది జులైవరకు పొడిగిస్తూ ప్రభుత్వం జీవో ఇచ్చింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యా ప్తంగా పాత త్రిసభ్య కమిటీల్లో సభ్యులుగా ఉన్నవారిలో మరణించిన, ఇతర కారణాలతో పదవికి రాజీనామా చేసిన చోట మాత్రమే కొత్తవారికి అవకాశం కల్పించారు. మిగిలినచోట్ల పాత సభ్యులను యథావిధిగా కొనసాగించనున్నారు.

# రూ.87 కోట్ల ఆస్తిని రూ.11 కోట్లకే కొట్టేశారు?

## - వైకాపా ఎమ్మెల్యే తీరుపై విమర్శలు- సామాజిక మాధ్యమాల్లో ప్రచారం- అన్యాయం జరిగిందన్న ఆవేదనతో కళాశాల ఛైర్మన్ ఆత్మహత్య!

నరసరావుపేట :పల్నాడు జిల్లా వైకాపా వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు.. విజయవాడ కెనరా బ్యాంకు ఏజీఎం విజయరామ రాజుతో కుమ్మక్కై నాదెండ్ల మండలం సాతులూరులోని అమరా ఇంజినీరింగ్ కళాశాల భవనాలను చౌకగా దక్కించుకున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. బ్యాంకు అధికారులు అన్యాయం చేశారని ఆరోపిస్తూ కళాశాల ఛైర్మన్ అమరా వెంకటేశ్వరరావు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించి, మంగళవారం మృతి చెందడంతో ఈ ఉదంతం కలకలం సృష్టిస్తోంది. రూ. 87 కోట్ల విలువైన ఆయన ఆస్తిని వేలంలో బిడ్డర్లను భయపెట్టి రూ. 11 కోట్లకే సొంతం చేసుకున్నారని, మృతుని కుటుంబ సభ్యులతో వైకాపా నేతలు బేరసారాలు సాగిస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ కళాశాల భవనాలను ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు దక్కించుకున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని తిరుమల ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి రావెల సత్యనారాయణ తెలిపారు. తాము జనవరి 16న వేలంలో వెంకటరమణ ఛారిటబుల్ ట్రస్టు తరఫున పాల్గొన్నామని, బ్రహ్మనాయుడుతో పాటు దండా బ్రహ్మానందం, బత్తిన నాగేశ్వరరావు, డాక్టర్ నలబోతు వెంకట్రావు అందులో భాగస్వాములని చెప్పారు. కొన్నేళ్లుగా అమరా కళాశాల భవనాలను కెనరా బ్యాంకు అధికారులు వేలం వేస్తున్నా ఎవరూ ముందుకు రాలేదని తెలిపారు. కళాశాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తాము వేలంలో పాల్గొన్నామని వివరించారు. రూ. 11.06 కోట్లకు రూ. 20 వేలు కలిపి బిడ్డు వేశామన్నారు. అయితే రూ. 87 కోట్ల విలువైన




ఆస్తిని తక్కువకే దక్కించుకున్నామనే ప్రచారం నిజం కాదని చెప్పారు. ఇప్పటికైనా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు కోరితే తాము విరమించుకునేందుకు సిద్ధమని చెప్పారు. వేలం సందర్భంగా కోర్టులో కేసులు వేసిన వెంకటేశ్వరరావు తమను సంప్రదించినా విరమించుకునేవారమని పేర్కొన్నారు. వెంకటేశ్వరరావు ఆత్మహత్యకు పాల్పడటం తమను కలిచివేసిందని తెలిపారు. అమరా ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ అమరా వెంకటేశ్వరరావు మృతికి వైకాపా నేతలే కారణమంటూ తెదేపా నేతలు చేస్తున్న విమర్శలు అర్థరహితమని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని నరసరావుపేట వైకాపా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీవాసరెడ్డి మంగళవారం రాత్రి విలేకరులతో అన్నారు. బ్యాంకు అధికారులు తమకు అన్యాయం చేశారని వెంకటేశ్వరరావు భార్య చెప్పినా ఇంకా తెదేపా నేతలు తమపై ఆరోపిస్తున్నారని ఆరోపించారు.

# దర్జాగా.. ఆలయ భూమి కబ్జా?

ధర్మవరం:రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ దేవాదాయశాఖ భూమి కబ్జాకు గురవుతున్నా.. సంబంధిత శాఖాధికారులు చోద్యం చూస్తున్నారు. ఇదేమని ప్రశ్నించిన రెవెన్యూ అధికారులపై అక్రమార్కులు దౌర్జన్యానికి దిగుతున్నారు. తాడిమర్రి మండల పరిధిలోని కునుకుంట్ల గ్రామంలో పలు ఆలయాలకు సంబంధించి సుమారుగా యాభై ఎకరాలకు పైగానే దేవాదాయశాఖ భూములున్నాయి. వీటిలో భాగంగా శ్రీనీలకంఠేశ్వర స్వామి ఆలయానికి సర్వే నెంబరు 457లో 8 ఎకరాల 49 సెంట్ల భూమి ఉంది. గ్రామానికి చెందిన కొంతమంది రెండ్రోజులుగా ఇతర ప్రాంతాల నుంచి ట్రాక్టర్లు ఏర్పాటు చేసి ఈ పొలాల్లోకి మట్టి తోలుతున్నారు. ఈ భూమి పక్కనే వారి సొంత భూములు ఉండటంతో వాటిలో కలుపుకొనేందుకు చదును చేసుకుంటున్నారు. 1933కు ముందు నార్పల మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన చిన్న రంగప్ప, పెద్ద రంగప్ప కుటుంబీకులు ఆలయానికి 8.49 ఎకరాల భూమిని తమ సొంత ఖర్చుతో కొనుగోలు చేసి స్వామివారి పేరిట రాసిచ్చారు. ఈ భూముల నుంచే వచ్చే ఆదాయంతో స్వామికి ధూపదీప నైవేద్యాలు ఏర్పాటు చేయాలని దాతలు భావించారు. కానీ, దేవుళ్ల భూములకే అక్రమార్కులు ఎసరు పెడుతున్నారు. శ్రీనీలకంఠేశ్వర స్వామి భూములు గ్రామానికి సమీపంలో ఉన్నాయి. ఈ గ్రామంలో భూగర్భ జలాలు మెండుగా ఉంటాయి. దీంతో ఎక్కువమంది రైతులు చీనీ పంటలే సాగు చేస్తుంటారు. అందువల్ల ఈ గ్రామంలో భూముల ధరలు రూ.లక్షల్లో పలుకుతాయి. గ్రామానికి దగ్గర్లో ఉంటే ఎకరా భూమి రూ.30 లక్షలకు పైగానే అమ్ముడవుతోంది. అంటే నీలకంఠేశ్వరస్వామి ఆలయ భూములు రూ.3 కోట్లకు పైగానే ధర పలుకుతాయి. రూ.కోట్లు విలువ చేసే భూములు కబ్జాకు గురౌతున్నా సంబంధితశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఎండోమెంట్ శాఖాధికారులు దేవాదాయశాఖ భూముల నిర్వహణను పట్టించుకోకపోవడంతో ఇలా కబ్జాలకు గురౌతున్నాయని, కనీసం



భూములున్నాయనే విషమైన తెలుసా అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. దేవదాయశాఖ భూమిని ఆక్రమించుకుంటున్నారని గ్రామస్థులు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో సోమవారం గ్రామ వీఆర్వోతో సహా నలుగురు సిబ్బంది అక్కడికి వెళ్లారు. ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా ఎటువంటి వ్యవసాయ పనులు చేపట్టకూడదని తెలిపారు. దీంతో వారు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. 'మీ దగ్గర ఏవైనా రికార్డులుంటే చూపించాలని, లేకుంటే మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని మీపై కేసులు పెడతాం' అని హెచ్చరించారు. ఈ సంఘటనకు వారు భయపడి అక్కడి నుంచి వెనక్కు వచ్చేశారు. లింగారెడ్డి అనే అధికార పార్టీ నాయకుడు (గ్రామ సర్పంచి భర్త) భూమి ఆక్రమణపై తహసీల్దార్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కష్టాలు తీర్చాలని దేవున్ని వేడుకుంటాం. అదే దేవుడికే కష్టాలు వస్తే ఎవరితో చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఉందని వాపోయారు. స్వామి మాన్యాలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరారు. దేవాదాయ, ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. కునుకుంట్ల గ్రామంలో దేవాదాయశాఖ భూమి ఆక్రమణపై గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటాం.

# వీఆర్వోలకు తగ్గిన బాధ్యతలు!




అమరావతి: గ్రామ రెవెన్యూ అధికారులకు బాధ్యతలు తగ్గిస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేయడాన్ని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం స్వాగతించింది. ఈ మేరకు ఓ ప్రకటన జారీ చేసింది. ఇప్పటివరకు గ్రామ రెవెన్యూ అధికారులు సుమారు 50 రకాల విధులు నిర్వహించాలన్న నిబంధనలు ఉన్నాయి. కొత్తగా గ్రామ/వార్డు సచివాలయాలు వచ్చిన అనంతరం 2019లో వార్డు రెవెన్యూ సెక్రటరీకి ఓటర్ల జాబితా తయారీ, ఎన్నికల విధులతో కలిపి సుమారు 44 రకాల బాధ్యతలు అప్పగించారు. అలాగే విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ (గ్రేడ్-1, గ్రేడ్-2)కు కేటాయించిన జాబ్‌ఛార్టులో ఎన్నికల విధులతో పాటు 32 రకాల బాధ్యతలు కేటాయించారు. 2007లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో ప్రకారం గ్రామ రెవెన్యూ అధికారుల విధులు సుమారు 50 వరకు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించిన జీఓలు సవరిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. గ్రామ/వార్డు సచివాలయాల్లో పనిచేసే గ్రామ రెవెన్యూ అధికారులు, వార్డు రెవెన్యూ సెక్రటరీలకు 13 రకాల విధులతో ఉమ్మడి జాబ్ ఛార్టును ఖరారు చేస్తూ రెవెన్యూ శాఖ సోమవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో ఎన్నికల విధులు, ఓటర్ల జాబితా తయారీ, విపత్తులు (అగ్నిప్రమాదాలు, తుపాను), మ్యుటేషన్లు, రీ-సర్వే, రెసిడెన్సీ, స్థానిక సర్టిఫికెట్ల జారీ, స్పందన కార్యక్రమాలకు యథావిధిగా హాజరుకావాల్సి ఉంది. పూర్వ ఉత్తర్వులతో పోలిస్తే విధుల నిర్వహణలో ముఖ్యంగా అంటువ్యాధుల నివారణ చర్యలు, వివాహాల తప్పనిసరి నమోదు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల వారీగా జాబితాల రూపకల్పన, పోలీసు విధులు, ఉపాధి హామీ పథకం, ఇతర వాటిల్లో వెసులుబాటు లభించింది. జాబ్‌ఛార్టులో పేర్కొన్న విధులకు హాజరయ్యేందుకు ఇవ్వాలని వీఆర్వో, వార్డు రెవెన్యూ సెక్రటరీలకు రెవెన్యూ శాఖ స్పష్టం చేసింది. జాబ్‌ఛార్టులో పేర్కొన్న నిబంధనలు జిల్లాల నుంచి మండలాల వరకు అమలు జరిగేలా స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని రెవెన్యూ గ్రామ అధికారుల సంఘం అధ్యక్షుడు రవీంద్రరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# దుర్గంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా?



రాయదుర్గం:పట్టణంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. కొండలు, గుట్టలను తవ్వి మట్టి తరలిస్తూ రూ.లక్షలు ఆర్జిస్తోంది. నిత్యం పదుల ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నప్పటికీ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఫలితం లేకపోవడంతో అక్రమార్కులకు అధికారుల అండదండలు మెండుగా ఉన్నాయనే సందేహాలు వస్తున్నాయి. అధికారుల కళ్లముందే మట్టి తరలిస్తున్నా ఎక్కడి నుంచి, ఎందుకు, ఎవరు తరలిస్తున్నారనే విచారణ సైతం చేయడం లేదు. పట్టణంలోని బీటీపీ లేఅవుట్ జగనన్న కాలనీ కింది భాగంలో కొండకు ఆనుకొని మట్టిని తరలిస్తున్నారు. వారం రోజులుగా ఈ తతంగం నడుస్తున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. నిత్యం రెండు మూడు పొక్లెయిన్లతో పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో వరుసగా మట్టిని తరలిస్తున్నారు. బీటీపీ లేఅవుట్ ఇందిరమ్మ కాలనీలో సిరిగేదొడ్డికి వెళ్లే దారితో పాటు బీటీపీ రోడ్డు కింది వైపున ఉన్న జగనన్న కాలనీ కింది భాగంలో ఉన్న కొండను రాత్రి పగలు అనే తేడా లేకుండా నిత్యం తవ్వేస్తున్నారు. నిత్యం పదుల సంఖ్యలో వెళ్లేందుకు వీలుగా దారి ఏర్పాటు చేసుకుని ఎవరూ రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మట్టి తవ్వాక ఏర్పడ్డ గుంతల్లోకి పెద్ద పెద్ద బండరాళ్లను పొర్లించి కనపడకుండా ముళ్ల కంపలు వేసేస్తున్నారు. దీంతో పాటు చుట్టుపక్కల ఎవరూ రాకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకుంటున్నారు. కొద్ది మంది అధికార పార్టీకు చెందిన నాయకులు మట్టి తరలింపునకు సహకరిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు అధికార పార్టీ నాయకుల చేతిలో కీలు బొమ్మలుగా మారారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మట్టి తరలింపును అడ్డుకునేందుకు వెళ్లగా తనకు సంబంధించిన భూమిలో మట్టి అమ్ముకుంటున్నానని అధికారులతో వాదనకు దిగుతున్నాడు. బుధవారం ఉదయం అతడి పొలాన్ని, ఆరు ఎకరాల విస్తీర్ణం ఉన్న కొండ ప్రాంతాన్ని సర్వే చేసి సరిహద్దులు ఏర్పాటు చేసి, కొండను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటాం.

# ఇరాన్ క్షిపణి స్థావరంపై మొస్సాద్ సీక్రెట్ ఆపరేషన్..!

ఇరాన్ లో ఇస్ఫహాన్ నగరంలో అత్యంత రహస్యంగా నిర్వహిస్తున్న ఓ ఆయుధ కర్మాగార భవనంపై గతవారం ఓ భారీ పేలుడు చోటు చేసుకొంది. అదే రోజు కొన్ని గంటల వ్యవధిలోనే అజర్షహర్‌లోని చమురు కేంద్రంలో భారీ మంటలు చెలరేగాయి. ఈ దాడులు ఎలా జరిగాయి..? ఎవరు చేశారు..? అక్కడేం ఉందనే విషయాలు వెంటనే ఇరాన్ బాహ్య ప్రపంచానికి వెల్లడించలేదు. ఇస్ఫహాన్‌లో దాడికి మూడు డ్రోన్లు వస్తే.. రెండింటిని కూల్చివేశామని మాత్రమే వెల్లడించింది. అమెరికాలోని పత్రికలు మాత్రం ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ సైలెంట్‌గా ఈ దాడిని నిర్వహించిందని కథనాలు వెలువరించాయి. మొస్సాద్ మాత్రం ఎప్పటిలానే మౌనం వహించింది. ఈ ఘటన జరిగిన కొన్ని రోజుల తర్వాత ఇజ్రాయెలే( ఈ దాడికి పాల్పడిందంటూ ఇరాన్ గగ్గోలు పెట్టడం మొదలుపెట్టింది. ఆ దేశ అధికారిక వార్తా సంస్థ ఐఎస్ఎన్ఏ ఈ మేరకు ప్రకటించింది. తమ ప్రాథమిక దర్యాప్తులో ఈ దాడి ఇజ్రాయెల్ పనే అని తేలిందని ఇరాన్ ఐరాస దూత అమిర్ సయీద్ ఇర్వానీ పేర్కొంటూ.. ఐరాస చీఫ్‌కు లేఖ రాశారు. దేశభద్రతను కాపాడుకొనే హక్కు తమకు ఉందని.. ఇజ్రాయెల్ చేసే తప్పులకు అవసరమైన చోట తగినట్లు ప్రతిస్పందిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటనలతో పశ్చిమాసియా నివురుగప్పిన నిప్పులా మారింది. ఇస్ఫహాన్‌లో రెండు క్షిపణి అభివృద్ధి కేంద్రాలు ఉన్నాయి. వీటితోపాటు మరో రెండు క్షిపణి సాంకేతికతకు సంబంధించిన సంస్థలు కూడా ఇక్కడి నుంచి పనిచేస్తున్నాయని లండన్‌లోని ఇంటర్నేషనల్



ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్ట్రాటజిక్ స్టడీస్ పేర్కొంది. ఈ నగరంలో మరో నాలుగు అణు ప్రయోగశాలలు కూడా నిర్వహిస్తున్నారు. తాజాగా దాడి జరిగిన ప్రదేశం ఇరాన్ హైపర్‌సోనిక్ క్షిపణి అభివృద్ధి కేంద్రం కావొచ్చని మొస్సాద్ మాజీ చీఫ్ డానీ యాటమ్ ఇజ్రాయెల్ ఆర్మీ రేడియోలో సోమవారం పేర్కొన్నారు. ఇరాన్ వద్ద దాదాపు 3,000 బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయని.. వీటిల్లో కొన్ని టెల్ అవీవ్‌ను కూడా చేరుకోగలవని ఆయన తెలిపారు. ఇరాన్ అణ్వాయుధాలు ప్రయోగించకుండా అడ్డుకోవడమే ఇజ్రాయెల్ తొలి ప్రాధాన్యం. ఇజ్రాయెల్ రెండు పనులు చేయాలి. ఇరాన అణ్వాయుధాల తయారీని ఆపడం.. వాటిని ప్రయోగించే వ్యవస్థలు ఆ దేశానికి దక్కకుండా చేయడమని ఇంటర్నేషనల్ క్రైసిస్ గ్రూప్‌లోని డైరెక్టర్ అలీవేజ్ వివరించారు. దీనికి తోడు ఇరాన్ అభివృద్ధి చేసిన పలు రకాల ఆయుధాలను సిరియా, లెబనాన్, పాలస్తీనాకు సరఫరా చేయడం తలనొప్పిగా మారింది.

# కాగితాల్లోనే పారిశుద్ధ్య పరికరాలు

అనంతపురం,: చీపురు పుల్ల, సబ్బు బిల్ల కాదేదీ అవినీతికి అనర్హం అని అనంత నగరపాలక సంస్థ అధికారులు నిరూపిస్తున్నారు. కొందరు సిబ్బంది ప్రతి పనిలో సొంత లాభం చూసుకుంటున్నారు. పారిశుద్ధ్య కార్మికుల కోసం కొనుగోలు చేసిన పరికరాల్లో భారీగా అవినీతి జరిగినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. కార్మికుల కోసం ఎన్ని పరికరాలు కోలుగోలు చేశారు? ఎంతమందికి సరఫరా చేశారనే అంశాలపై నగరపాలక సంస్థ అధికారుల వద్ద సరైన లెక్కలు లేవు. తమకు పరికరాలు ఇవ్వాలంటూ కార్మికులు ఇప్పటికే పలుమార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టినా అధికారుల్లో చలనం లేదు. నగరపాలక సంస్థ సంవత్సరం కిందట చీపుర్లు కొనుగోలు చేసింది. కమీషన్లకు కక్కుర్తి పడిన అధికారులు నాసిరకం చీపుర్లు కొన్నారు. దీంతో కార్మికులు వాటిని తీసుకోవడానికి నిరాకరించారు. ఫలితంగా అవి ఓ గదిలో బూజు పట్టి, పుచ్చిపోతున్నాయి. ఇచ్చిన కొద్ది రోజులకే చీపుర్లు విరిగిపోతుండటంతో సొంత డబ్బులు పెట్టి కొత్తవి కొంటున్నారు. గంపలు కూడా నాణ్యత లేకపోవడంతో వాటినీ తీసుకోవడానికి ససేమీరా అంటున్నారు. నగరంలో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండాలంటే తగిన సంఖ్యలో కార్మికులతో పాటు వారికి అవసరమైన పరికరాలు కూడా అందుబాటులో ఉండాలి. నిబంధనల



మేరకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేసే కార్మికులకు చీపుర్లు, పారలు, బ్లీచింగ్, ఫినాయిల్, గమ్‌బూట్లు, కొబ్బరినూనె, ఏకరూప దుస్తులు, సబ్బులు సరఫరా చేయాలి. వీటిని కొనుగోలు చేయడానికి ఏటా బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తారు. ఏయే వస్తువు ఏ ప్రమాణంలో ఉండాలనే దానిపై స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. అయితే కమీషన్లకు అలవాటు పడిన అధికారులు వాటిని తుంగలో తొక్కుతున్నారు. సరఫరాదారులతో వాటాలు మాట్లాడుకుని వస్తువుల నాణ్యతను డ్రైనేజీలో కలిపేస్తున్నారు. అవినీతిపై వివరణ అడిగితే మాటదాటేస్తున్నారు.

# మూల్యాంకనం లోపాల మయం!

## విశ్వవిద్యాలయాల్లో గాడి తప్పుతున్న ప్రక్రియ..?




అమరావతి: విశ్వవిద్యాలయాల్లో జవాబుపత్రాల మూల్యాంకనం గాడి తప్పుతోంది. పరీక్షల నిర్వహణ, కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంపై వర్సిటీలకు ఏకీకృత విధానం లేదు. ఇటీవల కాగ్ నివేదిక సైతం మూల్యాంకనంలో లోపాలను ఎత్తి చూపింది. పునర్ మూల్యాంకనం కూడా పక్కాగా ఉండటం లేదు. మొదట పరీక్షల్లో తప్పి.. పునర్ మూల్యాంకనంతో ఉత్తీర్ణులవుతున్న వారి సంఖ్య ఏకంగా 40% నుంచి 50% వరకు ఉంటోంది. పైగా 20 ఏళ్ల నాటి పట్టాలు, మార్కులు దిద్దిన మెమోలూ కొన్ని చోట్ల వెలుగుచూస్తుండటం గమనార్హం. ఇలాంటి ఘటనలతో విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠ మసకబారుతోంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో బీఈడీలో 52 మంది పునర్ మూల్యాంకనానికి దరఖాస్తు చేస్తే 30 మంది మార్కుల్లో మార్పు చోటుచేసుకుంది. పీజీలో ఒక కోర్సుకు 80 మంది దరఖాస్తు చేసుకుంటే 52 మందికి మార్కులు పెరిగాయి. మార్కుల్లో మార్పు 50 శాతానికి మించి ఉండడం ఆందోళనకరం. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గతంలో ఫెయిలైన విద్యార్థికి కంప్యూటర్‌లో మార్కులు దిద్ది ఉత్తీర్ణులైనట్లు పరీక్షల విభాగం మెమో జారీ చేసింది. సదరు విద్యార్థి పట్టా తీసుకునే క్రమంలో వర్సిటీ అధికారులు ఈ తప్పిదాన్ని గుర్తించారు. దీనిపై న్యాయ వివాదం నడుస్తోంది. ఇలాంటి ఘటనే శ్రీ వేంకటేశ్వర వర్సిటీలోనూ వెలుగు చూసింది. ఇటీవల జేఎన్‌టీయూ, అనంతపురంలో కొన్ని ఖాళీ పట్టాలు కనిపించకుండా పోయాయి. ఆ తర్వాత అవి దొరికినట్లు ప్రచారం చేశారు. దీనిపై ఎలాంటి విచారణ చేపట్టకపోవడంపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఆంధ్ర, ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయాల్లో జవాబుపత్రాల మూల్యాంకనం బాగోలేదని కాగ్ హెచ్చరించింది. 2014-19 కాలంలో ఎస్వీయూలో యూజీ కోర్సుల్లో పునర్ మూల్యాంకనానికి 8 వేల మంది దరఖాస్తు చేయగా.. వీరిలో 6 వేల మంది ఉత్తీర్ణులయ్యారు. అప్పట్లో యూజీ సెమిస్టర్-1 పరీక్షల్లో 7 పేపర్లు, సెమిస్టర్-6లో 9 పేపర్లలో ముగ్గురు విద్యార్థులకు 'సున్నా' మార్కులు రాగా.. ఆ తర్వాత ఉత్తీర్ణులైనట్లు ప్రకటించారు. మూల్యాంకనం, పునర్ మూల్యాంకనంపై కాగ్ విశ్వాసం లేదని పేర్కొందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

# పనులు పూర్తయినా నిధుల విడుదలేదీ?

బాపట్ల జిల్లా: రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకూ ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సచివాలయాల పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం ద్వారా చేపట్టే పనుల బిల్లులు ఏమాత్రం జాప్యం లేకుండా మంజూరు చేస్తామని సాక్షాత్తూ సిఎం జగన్ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జుల సమావేశంలో హామీ ఇచ్చారు. సిఎఫ్ఎంఎస్‌తో సంబం ధం లేకుండా పాత పద్ధతిలో బిల్లుల చెల్లింపులు జరుపుతా మన్నారు. అయితే ఈ నిధులు పొందేందుకు ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు తమ నియోజకవర్గాల్లో గడప గడపకూ తిరగాల్సి ఉంటుందని చెప్పారు. అలా సచివాలయాల పరిధిలో ఉన్న మొత్తం ఇళ్ల సందర్శన పూర్తయ్యాక అక్కడ అభివృద్ధి పనులు చేపట్టేలా, అనుమతులు వచ్చేలా ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం జోడించింది. దీంతో ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు చెమటోడ్చి గడప గడపకూ తిరుగుతున్నారు. ఈ నిధులతో చేపట్టే రూ.5 లక్షల లోపు పనులను టెండర్లు వేయడం కాకుండా నామినేషన్ పద్ధతిలో చేపట్టే అవకాశం ఉండడంతో స్థానిక నేతలు, తమ అనుచరుల ద్వారా పనులు చేపట్టారు. పనులు అయితే పూర్తయ్యాయి కాని బిల్లులు మాత్రం ఎప్పుడు విడుదల అవుతాయో అర్థం కాని స్థితి నెలకొంది. దీంతో ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జుల మాటలు నమ్మి లక్షల రూపాయలు అప్పులు తెచ్చి పనులు చేపట్టిన చోటా మోటా వైసిపి నేతలు దిక్కు తోచని పరిస్థితిలో ఉండి తమ ప్రభుత్వాన్నే తిట్టుకుంటున్న దుస్థితిలో వారున్నారు. రెండేళ్ల క్రితం నియోజకవర్గాల్లో సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్ర భవనాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అలా సచివాలయాల పరిధిలో ఉన్న మొత్తం



ఇళ్ల సందర్శన పూర్తయ్యాక అక్కడ అభివృద్ధి పనులు చేపట్టేలా, అనుమతులు వచ్చేలా ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం జోడించింది. దీంతో ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు చెమటోడ్చి గడప గడపకూ తిరుగుతున్నారు. ఈ పనులన్నీ దాదాపుగా వైసిపి నేతలు, ప్రజా ప్రతినిధులు అప్పట్లో చేపట్టారు. ఒక్కొక్క భవన నిర్మాణం కోసం నేతలు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఖర్చు చేశారు. కానీ నేటికీ సగం బిల్లులు కూడా మంజూరు కాలేదు. దీంతో ఆ భవనాలన్ని అసంపూర్తిగానే ఉండిపోయాయి. ఇలాంటి నేపథ్యంలో గడప గడపకూ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఎవరూ ముందుకు రాలేదు. బిల్లుల మంజూరులో జాప్యం ఉండదని చెప్పడంతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇప్పుడు కూడా అదే సమస్య పునరావృతం అయ్యింది.

# ఆపదలో బంధువై సేవలందిస్తున్న 102 వాహనాలు

తెలంగాణ ప్రభుత్వం మాతాశిశు సంరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నది. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించడంతోపాటు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నది. ఇందులో భాగంగా గర్భిణులు, బాలింతల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు 'అమ్మ ఒడి' పథకానికి శ్రీకారం చుట్టింది. వారు వైద్యపరీక్షలు, ప్రసవానికి వెళ్లేందుకు రవాణా భారం కాకూడదనే ఉద్దేశంతో 102 వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ వాహనాలు గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య సంజీవనిలా పనిచేస్తున్నాయి. ఆపదలో బంధువై సేవలు అందిస్తున్నాయి. వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఆశకార్యకర్తలు, ఏఎన్‌ఎంలు 102 వాహనాల ద్వారా సర్కారు దవాఖానకు తరలించి వైద్య పరీక్షలు, ప్రసవం అనంతరం తిరిగి క్షేమంగా ఇంటికి చేరుస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 30 వాహనాలు ఉండగా.. ఇప్పటి వరకు ఈ వాహనాలు 1,84,572 ట్రిప్పులు తిరిగాయి. 4,85,386 మందికి సేవలు అందించాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 30 అమ్మఒడి వాహనాలు నెలలో కనీసం మూడు పర్యాయాలు గ్రామాలకు వెళ్తున్నాయి. ఎప్పుడెప్పుడు వచ్చేది ముందస్తుగానే సమాచారం ఇచ్చి ఆయా రోజుల్లో గర్భిణులు, బాలింతలను దవాఖానలకు తరలిస్తున్నాయి. ప్రధానంగా గర్భిణులు 3వ నెల నుంచి 9వ నెలవరకు ప్రతినెలా ఏఎన్‌సీ చెకప్‌ల కోసం అమ్మ ఒడి వాహనాల్లోనే వారిని ఆశావర్కర్లు సమీపంలోని పీహెచ్‌సీ, ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకెళ్తున్నారు. చెకప్‌ల అనంతరం తిరిగి తమ స్వగ్రామాల్లో ఇంటి వద్ద దించుతున్నారు. సర్కారు ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగిన తర్వాత బాలింతలను ఈ వాహనాల్లోనే తమ ఇంటి వద్దకు పంపుతున్నారు. సిజేరియన్ ప్రసవాలు జరిగితే ఇతర వైద్యసేవల కోసం ఆసుపత్రులకు ఈ వాహనాలను ఉపయోగించుకునేలా ప్రభుత్వం వీలు కల్పించింది. శిశువులకు వ్యాక్సినేషన్ కోసం తల్లీబిడ్డలను ఈ వాహనా



ల్లోనే సర్కారు దవాఖానలకు తరలిస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు 'అమ్మఒడి' పథకం కొండంత అండగా నిలుస్తున్నది. వైద్యపరీక్షల కోసం ప్రభుత్వ దవాఖానలకు వెళ్లే గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 102 వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. అవసరమైనవారు 102కు కాల్‌చేస్తే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుస్తున్నాయి. వైద్యపరీక్షలు, ప్రసవ అనంతరం మళ్లీ ఇంటి వద్దే డ్రాప్ చేస్తున్నాయి. 102 వాహనాలు సేవలందిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 20 18 జనవరి 26న (అమ్మ ఒడి) 102 వాహనాలను ప్రారంభించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 30 వాహనాలు అందుబాటులో ఉన్నాయి. 2018 నుంచి ఇప్పటివరకు 30 వాహనాల ద్వారా 1,84,572 ట్రిప్పుల ద్వారా 4,85,386 మందికి ప్రయోజనం చేకూరింది. అమ్మఒడి సేవలపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ వాహనాలతో గర్భిణులు, బాలింతలకు వ్యయ ప్రయాసలు తప్పడంతోపాటు వారిని సురక్షితంగా ఇంటికి చేరుస్తున్నాయి. గర్భిణులు, బాలింతలకు రవాణా సదుపాయం కల్పిస్తూ వారిని ఆరోగ్య పరీక్షల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకెళ్లి పరీక్షల అనంతరం తిరిగి ఇంటి వద్ద వదిలి వెళ్తున్నాయి.

# ఉపాధి హామీకి నిధుల తగ్గింపుపై ఆగ్రహం

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సబ్బండవర్గాలు అసంతృప్తిని వ్యక్తంచేశాయి. రైతులకు, పేదలకు వ్యతిరేకంగా ఉన్నదని..ఎరువులపై సబ్సిడీని తగ్గించి రైతులపై భారం వేసిందని మండిపడుతున్నారు. ఉపాధి హామీ పథకం, పేదల ఆహార భద్రతలాంటి పథకాల్లో కోత విధించడంపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇది పూర్తిగా ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే రూపొందించిన బడ్జెట్‌గా, కర్ణాటకలో ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రానికి కేటాయింపుల్లో మేలు చేశారని అభిప్రాయపడ్డారు. ఎప్పటిలాగే తెలంగాణ రాష్ట్రానికి మొండి చెయ్యి చూపారని పేర్కొన్నారు. పేదలకు అన్యాయం చేస్తూ, కార్పొరేట్లకు అనుకూలంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రైతుకోసం ప్రోత్సాహక చర్యలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం కాళేశ్వరం తదితర ప్రాజెక్టులను నిర్మించింది. వాటి ఫలితాలు మాకు అందుతున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ప్రాధాన్యత అసలే ఇవ్వకపోవడం శోచనీయం. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల కడుపుకొట్టింది. ఈ బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి నిధులను భారీగా తగ్గించింది. గతేడాది బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి రూ.89వేల కోట్లు కేటాయించగా, ఈసారి కేవలం రూ.60వేల కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది పేదల ఉపాధిని దెబ్బతీయడమే. గ్రామీణ పేదరికం మరింత పెరిగేలా కేంద్రం చర్యలు ఉన్నాయి. రైతులు ఉపయోగించే యూరియాపై ఈ బడ్జెట్‌లో రూ.15వేల కోట్ల సబ్సిడీని తగ్గించి వ్యవసాయరంగంపై వివక్షత చూపడం శోచనీయం. దేశ పారిశ్రామిక రంగంలో పురోగతి కనిపించడం లేదు. ఇప్పటి వరకు చాలా రకాల వస్తువులు చైనా వంటి దేశాల నుంచి వస్తున్నాయి. కేంద్రం పారిశ్రామిక ప్రగతి కోసం తీసుకున్న నిర్ణయాలు పూర్తిస్థాయిలో ఫలించలేదు. ఇప్పటికైనా బడ్జెట్‌లో నిధులు పెంచి యువకులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడంతో నిరుద్యోగాన్ని తగ్గించే అవకాశం ఉన్నది. పరిశ్రమల ఏర్పాటుతోనే అభివృద్ధి కనిపిస్తుంది. ఇది ప్రజలకు చాలా



రకాలుగా ఉపయోగపడుతుంది. ఏడు లక్షల రూపాయల వరకు ఇన్‌కంట్యాక్స్ మినహాయిం పు ఇవ్వడం మంచి విషయమే.. అయితే ఇది కొత్త పన్ను స్లాబ్ విధానాన్ని ఎంచుకున్న వారికి మాత్రమే ఇవ్వడం సరైంది కాదు. పాత స్లాబ్, కొత్త స్లాబ్ ఏది ఎంచుకున్నప్పటికీ ఏడు లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వడం అత్యావశ్యకం. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిన భారతదేశం దిగుబడుల తగ్గింపుపై ప్రధానం గా దృష్టి పెట్టాలి. ఎగుమతుల పెంపునకు ప్రోత్సాహం ఇవ్వాలి. లేకపోతే ఎగుమతులు, దిగుమతులలో భారతదేశానికి గుదిబండగా మారతాయి. స్వావలంబన భారతదేశం దిశగా మేక్ ఇన్ ఇండియా లాంటి కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరమున్నది. కేంద్రం బడ్జెట్‌లో ఉద్యోగులకు వేతన పన్నును మినహాయింపును సంవత్సరానికి రూ.7లక్షలకు పెంచుతూ ప్రతిపాదించింది. కానీ రూ.7లక్షలు దాటిన వారికి రూ.3లక్షల నుంచి రూ.6లక్షల వరకు 5శాతం పన్ను, రూ. 6 లక్షలు నుంచి రూ 9 లక్షల వరకు 10 శాతం పన్ను విధిస్తున్నట్లుగా ప్రకటించారు. ఇలా ఒక చేతితో మినహాయింపు ఇచ్చి మరో చేతితో పన్నులు విధించడటం సరికాదు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంతృప్తికరంగా లేదు.

# మరింత మెరుగుపడనున్న వ్యవసాయ శాఖ సేవలు

సారంగాపూర్, : క్షేత్ర స్థాయిలో రైతులకు సాగులో సూచనలిస్తూ నూతన పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రతి క్లస్టర్ (5వేల ఎకరాల)కు ఒక వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈవో)ను నియమించింది. ఏఈవోలు గ్రామాల్లో పర్యటించి సాగు చేసిన పంటలను పరిశీలిస్తూ రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలి. అయితే ఇంతకుముందు వ్యవసాయ అధికారులు గ్రామాలకు వెళ్లకపోయినా హాజరు మాత్రం పడేది. వ్యవసాయాధికారుల గైర్హాజరుకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇక నుంచి ఏఈవోలు గ్రామాల్లో పర్యటించి, రైతులకు అవగాహనలు కల్పించే వివరాలు యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. రైతులకు క్షేత్రస్థాయిలో సేవలు విస్తరించడం, వ్యవసాయ అధికారుల పని తీరును మెరుగుపర్చేందుకు యాక్టివిటీ లాంగర్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. గ్రామాల్లో పంటలను పరిశీలించాల్సిన వ్యవసాయ విస్తరణాధికారుల్లో కొంతమంది కేవలం రైతు వేదికలకే పరిమితమయ్యే వారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గతేడాది యాప్‌ను రూపొందించింది. అయితే యాప్‌లో లోపాలను ఆసరా చేసుకున్న కొంతమంది పాతచిత్రాలను నమోదు చేశారు. అవి వెలుగు చూడడంతో ఉన్నతాధికారులు యాప్‌ను ఆధునీకరించారు. లైవ్ లొకేషన్ ఏర్పాటు చేశారు. ఏఈవోలు ఎక్కడికెళ్లినా నిర్దేశిత సమయంలో రైతులతో ఫొటో దిగి యాప్‌లో పొందపరిస్తేనే హాజరుపడినట్లు లెక్క. యాప్‌లో నమోదు చేయని పక్షంలో ఆ రోజు సంబంధిత ఏఈవోలు విధులకు గైర్హాజరైనట్లు పరిగణిస్తారు. వ్యవసాయ రంగంలో తీసుకున్న




సంస్కరణల్లో భాగంగా ఏఈవోలు యాక్టివిటీ లాగర్ యాప్‌లో 17 అంశాలల్లో వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక క్లస్టర్ చొప్పున ఏర్పాటు చేసి, ఒక్కో క్లస్టర్‌కు ఒక ఏఈవో ను నియమించారు. రైతు వేదికల్లో సిగ్నల్ లేని పక్షంలో సమీప గ్రామ పంచాయతీ వద్దకు వెళ్లి ఫొటో దిగి అప్‌లోడ్ చేయాలి. పంటల నమోదు, రైతు బీమా, రైతు బంధు పత్రాల నమోదు, పీఎం కిసాన్ యోజన వెరిఫికేషన్, మీటింగ్‌లు, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన తదితర విషయాలను యాప్‌లో పొందుపర్చాలి ఉంటుంది. క్షేత్రస్థాయి పర్యటనను ముగించుకొని తిరిగి ఏఈవోలు రైతు వేదిక వద్దకు చేరుకోవాలి. ఇలా మొత్తం 17 అంశాలతో జాబ్‌కార్డును తయారు చేసుకోవాలి. యాప్‌లో అప్‌లోడ్ చేసిన వివరాలు వ్యవసాయ శాఖ కమిషనరేట్‌కు చేరుతాయి. దాని ఆధారంగానే ఏఈవోల పని తీరుకు గ్రేడింగ్ ఇస్తారు.

# పాతగుట్టలో వైభవంగా ధ్వజారోహణం



యాదగిరిగుట్ట, : యాదగిరిగుట్ట ప్రధానాలయానికి అనుబంధమైన పాతగుట్ట లక్ష్మీనర సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భేరీపూజ, గరుత్మంతుడితో దేవతాహ్వానం తంతును సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. గరుత్మంతుడిని ఆహ్వానించే ధ్వజారోహణం, దేవతాహ్వానం కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీవారు పెళ్లి కొడుకుగా ముస్తాబు కానున్నారు. ఈ సందర్భంగా ఎదుర్కోలు ఉత్సవం, వివాహ నిశ్చయ కార్యక్రమం నిర్వహించనున్నారు. శ్రీమన్నా రాయణుడి వాహనమైన గరుత్మంతుడిని ఆహ్వానించి సకల దేవతలకు యాదగిరీశుడు పెళ్లికొడుకు అవుతున్నారని సబ్బండ బంధుగణంతో తరలిరావాలని ఆహ్వానాన్ని పంపే తంతును అర్చకబృందం ఆధ్వర్యంలోని వేద పండితులు, అర్చకులు, పారాయణీకులు, వేదమంత్రాల ఘోషలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను ఉదయం పంచామృతాలతో అభిషేకించి పుష్పాలతో అలంకరించారు. స్వామి, అమ్మవార్లను ధ్వజస్తంభానికి ఎదురుగా ప్రత్యేక పీఠంపై అధిష్టింపజేసి ధ్వజారోహణం తంతు నిర్వహించారు. బ్రహ్మోత్సాల్లో స్వామి, అమ్మవార్లకు ఎదురుగా అగ్ని ప్రతిష్ట చేసి, ఆ అగ్నిలో రాగి, మేడి, జువ్వి, మోదుగు, మామిడి చెట్ల కర్రలతో హెూమాన్ని వెలిగించారు. అందులో నారాయణ, లక్ష్మి, సుదర్శన, నారసింహ, ఆంజనేయ, గరుఢ మొదలైన మూలమంత్రాలతో హవనం చేశారు.పారాయణీకులు, వేదమంత్రాల ఘోషలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను ఉదయం పంచామృతాలతో అభిషేకించి పుష్పాలతో అలంకరించారు. స్వామి, అమ్మవార్లను ధ్వజస్తంభానికి ఎదురుగా ప్రత్యేక పీఠంపై అధిష్టింపజేసి ధ్వజారోహణం బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిత్యారాధనల అనంతరం వేద పారాయణికులచే వేదపారాయణాలు, మూలమంత్ర, అనుష్టానం గావించారు. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడి అంశ అయిన లక్ష్మీనారసింహుడి బ్రహ్మోత్సవాలకు 33కోట్ల మంది దేవతలను ఆహ్వానించే ప్రక్రియ అయిన దేవతాహ్వానాన్ని సాయంత్రం నిర్వహించారు. అంతకుమందు ఆలయ అర్చకులు భేరీ పూజ చేశారు. సకల దేవతలకు భేరీ నినాదాలు, మంగళవాయిద్యాలతో రాగ, తాళయుక్తంగా ఆవాహనం చేసి గర్భాలయంలోని ప్రధాన కలశంలో అధిష్టింపజేశారు. సకల మూలమంత్రాలతో హవనం చేశారు. వేడుకల్లో ఆలయ ఇన్‌చార్జి ఈఓ రామకృష్ణారావు, ప్రధానార్చకులు మోహనాచార్యులు, ఉప ప్రధానార్చకులు మాధవాచార్యులు, డీఈఓ భాస్కర్, ముఖ్య అర్చకుడు భాస్కరాచార్యులు, అర్చకులు నరేశాచార్యులు, సంపతాచార్యులు, సత్యనారాయణాచార్యులు, పరిచారకులు వినయ్‌కుమారాచార్యులు, ఫణికుమారాచార్యులు, వేద పండితులు ఫణికుమార్‌శర్మ, పవన్‌కుమారా చార్యులు, వినయ్‌కుమారాచార్యులు పాల్గొన్నారు.

# పన్ను చెల్లింపుదారులకు చిదంబరం సూచన!

దిల్లీ: బడ్జెట్ 2023 (%దీబంస్త్రవ్% 2023)లో ఆదాయ పన్ను విధానంలో పలు మార్పుల నేపథ్యంలో వివిధ వర్గాల్లో దీనిపై ప్రధానంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కొత్త, పాత పన్ను విధానాల పేరిట ప్రభుత్వం హడావుడి సృష్టించిందని కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి, కాంగ్రెస్ నేత పి.చిదంబరం అన్నారు. తద్వారా ప్రజల వ్యక్తిగత పొదుపు ప్రాధాన్యాన్ని విస్మరించిందని ఆరోపించారు. మెజారిటీ ప్రజలకు ప్రభుత్వం రక్షణ కల్పించలేకపోతున్న తరుణంలో వ్యక్తిగత పొదుపే వారికి సామాజిక భద్రత అని వ్యాఖ్యానించారు. పలు వార్తాపత్రికల్లో ఆదాయపన్ను విధానంపై వచ్చిన కథనాలు, విశ్లేషణల ఉటంకిస్తూ.. కొత్త విధానంలో ఉన్న రహస్యం బయటపడుతోందని చిదంబరం వ్యాఖ్యానించారు. పన్ను



చెల్లింపుదారులు తొందరపడి సొంతంగా ఎలాంటి నిర్ణయానికి రావొద్దని సూచించారు. సరైన లెక్కలు వేసుకోవాలన్నారు.

# విద్యుత్తు కోతలు.. ఉపాధి కష్టాలు

పెద్దపల్లి: చెట్లు విరిగిపడలేదు.. ఇతర ఉపద్రవాలేవీ ముంచుకు రాలేదు.. కానీ కరెంటు కష్టాలు మాత్రం తప్పడం లేదు.. ఒకటి, రెండు రోజులు కాదు.. పది రోజులుగా జిల్లా కేంద్రంలో ఇదే సమస్య వెంటాడుతుండడంతో చిన్నతరహా పరిశ్రమలు, వర్క్ షాపులు నడుపుకునే వారి ఉపాధి ప్రమాదంలో పడింది. విద్యుత్తు సరఫరా లేకపోవడంతో యంత్రాలు నడవడం లేదు. దీంతో కార్మికులకు పని లేకుండా పోతోంది. గతంతో ఎన్నడూ లేని విధంగా కోతలు విధించడం, అందులో పనులు ఎక్కువగా జరిగే సమయంలోనే సరఫరా నిలిచిపోతుండటంతో సమస్య ఏర్పడింది. ఆదివారం నుంచి శనివారం వరకు ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు ఇదే సమస్య ఉండడంతో కార్మికులు దుకాణాలు తెరిచి ఖాళీగా కూర్చోవాల్సి వస్తోంది. విద్యుత్తు లైన్ల పనులు, ఉపకేంద్రం మరమ్మతుల పేరుతో రోజుల తరబడి కోతలు విధించడం సమస్యగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎద్దపల్లి పట్టణానికి విద్యుత్తు సరఫరా కోసం రెండు ఉపకేంద్రాలు పని చేస్తున్నాయి. వీటిలో ఒకటి మరమ్మతుల నిర్వహణ చేపడితే మరో దాని నుంచి సరఫరా చేయొచ్చు. కానీ అధికారుల అత్యుత్సాహంతో రెండు ఉపకేంద్రాలకు ఒకేసారి నిర్వహణ మరమ్మతులు చేస్తున్నారు. ఇక సుగ్లాంపల్లిలోని 33/



11 కేవీ ఉపకేంద్రం నిర్వహణ మరమ్మతులు చేసే సమయంలో రాఘవపూర్ ఉపకేంద్రం నుంచి జిల్లాకేంద్రానికి విద్యుత్తు సరఫరా చేసే వెసులుబాటుంది. కొన్నేళ్లుగా ఇలాంటి అవకాశాన్ని విద్యుత్తు అధికారులు వినియోగించుకోవడం లేదు. కనీసం ప్రత్యామ్నాయాలపై ఆలోచనకూ ప్రయత్నాలు చేయకపోవడంతోనే ఈ సమస్య ఏర్పడింది. అలాగే విద్యుత్తు అధికారుల్లో ఎక్కువ శాతం అధికారులు స్థానికంగా నివసించకుండా కరీంనగర్ నుంచి రాకపోకలు సాగిస్తుండటంతోనే పట్టణ ప్రజల కష్టాలు కనిపించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఇష్టారాజ్యంగా జాతీయ రహదారి-363 నిర్మాణం

కుమ్రం భీం ఆసిఫాబాద్, : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రెండేళ్ల క్రితం నాలుగు వరుసల జాతీయ రహదారి-363 పనులు ప్రారంభించారు. రెబ్బెన మండలం రేపల్లెవాడ నుంచి వాంకిడి మండలం గోయగాం వరకు 54కిలోమీటర్ల మేర పనులు చేపడుతున్నా రు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రూ. 1250 కో ట్లు కేటాయించింది. రెండు మండలాల్లో దాదాపు గా పనులు పూర్తికావస్తుండగా, ప్రస్తుతం వీయూపీ (వెహికిల్ అండర్ పాసింగ్) పనులు కొనసాగుతున్నాయి. జిల్లాలో సాగుతున్న నాలుగు వరుసల రహదారి పనులను గుత్తేదారులు ఇష్టానుసారంగా చేస్తున్నాడనే ఆరోపణలున్నాయి. పట్టించుకునే వారు లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఆడిందే ఆటగా సాగుతోంద న్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా గుట్టలను తవ్వుతూ జాతీయ రహదారి నిర్మాణం కోసం వాడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. నాసిరకమైన మట్టిని వాడుతుండడం వల్ల ఓ వైపు రోడ్డు నిర్మిస్తుండగానే.. మరోవైపు దెబ్బతింటున్నది. ఇటీవల కురిసిన వర్షాలకు చాలా చోట్ల అధ్వాన్నంగా మారింది. రహదారి పక్కన నాణ్యమైన మట్టిని నింపాల్సి ఉంది. అయితే ఇవేమీ పట్టించుకోకుండా ఎక్కడ దొరికితే అక్కడి నుంచి మట్టిని తీసుకొచ్చినింపుతున్నారు. జిల్లాలో జాతీయ రహదారి నిర్మాణంలో ట్కప్లైఓవర్ల వద్ద మట్టిని నింపేందుకు గుట్టను మాయం చేస్తున్నారు. జిల్లాకేంద్రానికి ఆనుకొని ఉన్న రాజూర గ్రామ సమీపంలో ప్రభుత్వ భూమిలో ఉన్న బురుజు వద్ద జేసీబీలతో ఇష్టానుసారంగా మట్టిని తవ్వుతున్నారు. నిత్యం వందలాది భారీ వాహనాల్లో మట్టిని తరలిస్తున్నారు. దీంతో గుట్ట మార్గం గుండా ఉన్న విద్యుత్ స్తంభాలు ప్రమాదకర స్థితికి చేరుకున్నాయి. ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. జాతీయ రహదారి నిర్మాణానికి కావాల్సిన మట్టిని



రాజూరా గ్రామం మీదుగా నిత్యం వందలాది వాహనాల్లో తరలిస్తున్నారు. దీంతో రాజూరా గ్రామానికి రూ. 2.44 కోట్లతో వేసిన రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. 2019లో నాలుగు కిలోమీటర్ల మేర నిర్మించిన ఈ రోడ్డు గుంతలమయమై మట్టి రోడ్డును తలపిస్తున్నది. దాదాపు 2కిలోమీటర్ల వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి కాలువలున్న ప్రదేశాల్లో కల్వర్టులు నిర్మించలేదు. రోడ్డుపై రాకపోకలు ప్రారంభంకాకముందే ఇలాంటి దుస్థితి ఉంటే.. భవిష్యత్తులో పరిస్థితి ఏమిటని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రాజూరా గ్రామం సమీపం నుంచి మట్టి తరలింపు అనుమతులు ఇంకా ప్రాసెస్ దశలో ఉన్నాయి. వర్షాకాలం కంటే మందు అనుమతి ఇచ్చాం. వర్షాల కారణంగా అనుమతులు నిలిపివేశాము. తాజాగా మట్టిని తరలించేందుకు అనుమతులు ఇచ్చే ప్రాసెస్ జరుగుతోంది. జాతీయ రహదారి నిర్మాణానికి కావాల్సిన మట్టిని రాజూరా మీదుగా తీసుకెళున్నారు.రోజూ వందల ట్రిప్పు ల్లో మట్టి తరలిస్తున్నరు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో న్యూట్రిషన్ గార్డెన్లు

ఎల్లారెడ్డి: సంపూర్ణ ఆరోగ్యం కోసం పౌష్టికాహారం తీసుకోవాలని డాక్టర్లు, ఆరోగ్య నిపుణులు చెబుతు న్నారు. ప్రధానంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు రెట్టింపు పోషక విలువలు అవసరమవుతాయి. ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్నారు. అయితే మాతాశిశు సంరక్షణ శాఖ వినూత్నంగా ఆలోచించి అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పెరటితోటలను ప్రారంభించి, పోషక విలువలు ఉన్న కూరగాయలను పండిస్తూ కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పిస్తున్నారు. దీంట్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని ఖాళీ స్థలాల్లో ఆకుకూరలు, కూరగాయలు, పండ్ల మొక్కలను సాగు చేస్తున్నారు. పోషక విలువలు ఉన్న కూరగాయలు, ఆకుకూరలను సేంద్రియ పద్ధతిలో పండిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఎల్లారెడ్డి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, లింగంపేట్, గాంధారి మండలాల్లో కలిపి 44 అంగన్‌వాడీ కేంద్రాల్లో సేంద్రియ పద్ధతిలో పెరటితోటలను పెంచుతున్నారు. ఆకుకూరలు (పాలకూర, మెంతికూర,పుంటికూర, కొత్తమీర, మునగ), కూరగా



యలు, పండ్ల మొక్కలను సాగు చేస్తున్నారు. అంగన్‌వాడీ టీచర్లు పెరటితోటల సంరక్షణపై పూర్తి బాధ్యత వహిస్తూ వాటి పెంపకంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పెంచడమే కాకుండా ఇంటి వద్ద మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com